తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
సోమవారం 15 ఏప్రిల్ 2024
పేజీలు : 08
Follow :



## వైద్య కళాశాల నిర్మించనున్న స్థలాన్ని
# కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలన

**రఘునాథపాలెం, ఏప్రిల్14(జనంసాక్షి)** ప్రభుత్వ వైద్య కళాశాల శాశ్వత భవనాల నిర్మాణం కొరకు ప్రతిపాదిత స్థలాన్ని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఆదివారం పరిశీలించారు. సుమారు 40 ఎకరాల్లో బల్లెపల్లి, రఘునాథపాలెం గ్రామాల్లో వైద్య కళాశాల నిర్మించనున్న స్థలాన్ని కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా, ఆదర్శ కళాశాలగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. నిర్మాణ ప్లాన్ లో కళాశాల భవనాలు, విద్యార్థుల హాస్టల్ భవనాలు, అధ్యాపకుల క్వార్టర్స్ లను పరిశీలించారు. హైవే కు కళాశాల ప్రధాన భవనం పేసింగ్ వుండి, విజుబుల్ గా ఉండాలని ఆయన తెలిపారు. స్థలమంతా కలియతిరిగి, అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రాజేశ్వర రావు, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, తహశీల్దార్లు సిహెచ్. స్వామి, విల్సన్, అధికారులు తదితరులు ఉన్నారు.

## ట్రాన్స్ఫార్మర్ తో
# జర భద్రం

- ట్రాన్స్ఫార్మర్ తో పొంచి ఉన్న ప్రమాదం
- ఎప్పుడు ఏం జరిగిద్దో అని ప్రజలు బెంబేలు
- నిర్లక్ష్యంగా ఉన్న విద్యుత్ అధికారులు

**హుజూర్ నగర్, ఏప్రిల్ 14 (జనంసాక్షి):** పట్టణంలోని అంబేద్కర్ కాలనీ వద్ద, బైపాస్ రోడ్డు మధ్య నుండి వెళ్లే లక్కవరం రోడ్డు దారి వెంట ఉన్న ట్రాన్స్ఫార్మర్ తో ప్రమాదం పొంచి ఉన్నది. బైపాస్ రోడ్డు నుంచి లక్కవరం వెళ్లే మూలమలుపు వద్ద విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ శిధిలావస్థలో ఉండి కూలడానికి సిద్ధంగా ఉంది. ఎప్పుడు ఏం జరిగిద్దోనని ప్రజలు భయపడుతున్నారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు ఎలాంటి రక్షణ వలయం లేకపోవడంతో రోడ్డు వెంట నడిచే పాదాచారులు, వాహనాలతో వెళ్లేవారు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళుతున్నారని, విద్యుత్ అధికారులు పట్టించుకోవడంలేదని స్థానిక కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఇక్కడి రోడ్డు నుంచే పొలాలకు వెళ్లే మూగజీవాలు బర్రెలు, ఆవులు పొలాలకు వెళు



తుంటాయి. ఈ ట్రాన్స్ఫార్మర్ చాలా కిందకు ఉండడంతో,

మిగతా 11లో..

## ధాన్యం కొనుగోలు కేంద్రాల సమర్థ నిర్వహణకు తాసిల్దార్లు తనిఖీ చేయండి
### కలెక్టర్ దాసరి హరిచందన

వార్తా 10లో..

## మర్రిగూడ బిఆర్ఎస్ పార్టీ
# ఖాళీ కానుందా?

- జడ్పిటిసి, ఐదు మంది ఎంపీటీసీలు హస్తం గూటికి చేరనున్నారా?
- పార్టీలో ఏం జరుగుతుందో పట్టించుకోని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి?
- పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అన్ని పార్టీల కార్యాలు కలకల్లాడుతుంటే బిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి మాత్రం తాళం ?
- కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వైఖరి వలన పార్టీ పూర్తిస్థాయిలో దెబ్బతిన్నది?
- మర్రిగూడ మండల కాంగ్రెస్ ఓవర్ లోడ్ కానుందా?

వార్తా 11లో..



## ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

- కొనుగోలు ధాన్యాన్ని సత్వరమే మిల్లులకు పంపాలి
- దళారులపై నిఘా-జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

వార్తా 11లో..





# కాంగ్రెస్ పార్టీని గెలిపించండి
## మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**చౌటుప్పల్ఏప్రిల్ 14 (జనంసాక్షి):** చౌటుప్పల్ మండలం లింగోటం గ్రామానికి చెందిన పలు పార్టీలకు సంబంధించిన నేతలు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో చౌటుప్పల్ మండలం వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య,లింగోటం గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చేవెళ్ల శివకృష్ణ ఆధ్వర్యంలో బొడిగె ఆనంద్ గౌడ్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు రమేష్,బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ,దేశగోని రమేష్,ఎండి సలీం,ఉప్పు వీరయ్య,నోముల ప్రదీప్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది,ఈ సందర్భంగా మాట్లాడిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్లమెంటు ఎలక్షన్లో తెలంగాణలో అత్యధిక సీట్లు గెలిపించుకుని రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్,చౌటుప్పల్ మండల జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పబ్బు రాజు గౌడ్,భీమిడి ప్రదీప్ జి,ఉపసర్పంచ్ గంగాధర్ గౌడ్,గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఢిల్లీ నాగరాజు,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు తూర్పుంటి రమేష్,దేవస్థానం చైర్మన్ కుర్నాల వెంకటేష్,వార్డు సభ్యులు బాతరాజు

మిగతా 10లో..

# విద్యా సంస్థల గుర్తింపును రద్దు చేయాలి

## ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి. ప్రవీణ్



ఖమ్మం అర్బన్, ఏప్రిల్14(జనం సాక్షి).
స్థానిక ఖమ్మం నగరంలో సుందరయ్య భవనంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ ఈనెల 15 నుండి జిల్లా వ్యాప్తంగా 6 నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఎస్ ఏ 2 పరీక్షలు నిర్వహించాల్సి ఉంది ముందస్తుగా పాఠశాలలకు పేపర్లు అందించడంతో కొన్ని ప్రైవేటు పాఠశాలలు అత్యుత్సాహాన్ని చూపించి ప్రభుత్వం ఇచ్చినటువంటి టైం టేబుల్ ముందే ఈనెల 8 ,10 తేదీలలో పరీక్షలు నిర్వహించడం వలన పేపర్ లీకై వేరే పాఠశాలల విద్యార్థులకు కూడా పేపర్ తెలియడం జరిగింది దీనిపై స్పందిస్తూ డీఈఓ గారు ఆ పాఠశాలకు షోకాజ్ నోటీసులు అందించినట్లు తెలియజేశారు షోకాజ్ నోటీసులు అందించడం కాదు ఆ యొక్క పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలి అలాగే జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలు కళాశాలలు ఇష్టారాజ్యంగా లక్షల రూపాయలలో ఫీజులను దండుకుంటూ ప్రోగ్రాంల పేరుతో మెటీరియల్ పేరుతో పేరెంట్స్ నుండి విద్యార్థుల నుండి దోపిడీ చేస్తున్న పరిస్థితి ఉంది ఓ పక్క పర్మిషన్ లేకుండా కోచింగ్ సెంటర్ల పేరుతో మరోపక్క స్టేట్ సిలబస్ కు పర్మిషన్ తీసుకొని సెంట్రల్ సిలబస్ నడుపుతూ ఇస్తానురాజ్యంగా గందరగోళం లో ఖమ్మం జిల్లాలో విద్యాసంస్థలు నడుస్తా ఉన్నాయి వీటి పైన జిల్లా విద్యాశాఖ అధికారులు కలెక్టర్ గారు ఎంక్వయిరీ చేసి ఎవరైతే ఇష్టానుసారంగా పాఠశాలలు, కళాశాలలు నడుపుతూ లక్షల రూపాయల్లో అధిక ఫీజులను తీసుకుంటా ఉన్నారో ఆ యొక్క విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని ఆయన అన్నారు. అలాగే ప్రభుత్వం విద్యా సంస్థలకు ఒంటిపోటు బదులు ప్రకటించిన రెండు పూటల బదులు ప్రైవేటు విద్యాసంస్థలు నడుపుతున్నారు. వీరి పైన కూడా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులకు తెలియజేశారు.

## అందరికి ఓటు అనే ఆయుధాన్ని కల్పించిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ : పిండిప్రోలు రామమూర్తి



ఖమ్మం ఆర్సి, ఏప్రిల్14(జనంసాక్షి) : డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతి ఉత్సవాలు జెడ్పి సెంటర్ లో ఉన్న విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించిన పిండిప్రోలు రామమూర్తి అధ్యక్షులు ఖమ్మం ఉమ్మడి జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘంఈరోజు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాలు సందర్భంగా జెడ్పి సెంటర్లో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం పిండిప్రోలు రామమూర్తి మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం అణగారిన వర్గాలకు బహుజనులకు హక్కులు కల్పించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని పేద వర్గాల కోసం రాజ్యాంగాన్ని రచించి అణగారిన వర్గాలకు బహుజన అందరికి ఓటు అనే ఆయుధాన్ని కల్పించిన మహనీయుడు ఓటు ఒక ఆయుధంగా ఉపయోగించుకొని మన వర్గాలకు ఎవరైతే న్యాయం చేస్తారో వారికే ఓటు వేసుకునే విధంగా మనకు హక్కు కల్పించారు ఈ ఖమ్మం జిల్లా విషయానికి వస్తే బీసీలకు ఏ పార్టీలు చూసినా ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా అవకాశాలు ఇవ్వడం లేదు ఎస్సీ ఎస్టీ మాదిరిగా బీసీలకు కూడా చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించినప్పుడే బీసీలు రాజకీయంగా ఆర్థిక అభివృద్ధి చెందుతారని ఖమ్మం జిల్లాలో ఎంపీ స్థానాన్ని బీసీలకు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీని కోరుచున్నాము ఉమ్మడి జిల్లాలో ఒక బీసీ ఎమ్మెల్యే కూడా లేరు కనీసం ఎంపీ స్థానం అయినా బీసీలకు ఇచ్చి బీసీల అభివృద్ధికి రాజ్యాధికారానికి బాటలు వేయాలని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా బీసీల రిజర్వేషన్ కల్పించాలని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ రాష్ట్ర అధ్యక్షులు లింగాల రవికుమార్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి చెన్నోజు పుల్లయ్య యువజన సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పోతగాని రమణ కుమార్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల ప్రకాష్ ఖమ్మం నగర కార్యదర్శి గజవెల్లి లక్ష్మీ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హెూటళ్లు, లాడ్జీలలో పోలీసుల విస్తృత తనిఖీలు



మధిర ఆర్.సి ఏప్రిల్14 (జనంసాక్షి)
పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా హెూటళ్ళు, లాడ్జీల్లో తనిఖీలు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు టౌన్ ఎస్ఐ సంధ్య తనిఖీ చేపడుతున్నట్లు తెలిపారు. ఎన్నికల ముందు తీసుకునే చర్యల్లో భాగంగా శనివారం రాత్రి అన్ని హెూటల్లు, లాడ్జీల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. అనుమానిత వ్యక్తులు, సరైన పత్రాలు లేకుండా బస చేసే వారిని గుర్తించేందుకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. హెూటళ్ళు, లాడ్జీలు బస చేసే వ్యక్తులు, ఆధార్ కార్డులు ఇతర వివరాల కోసం సరైన రిజిస్టర్ నిర్వహించాలని హెూటల్, లాడ్జీల యాజమానులకు సూచించారు. అదేవిధంగా రిసెప్షన్ వెలుపలి ప్రాంతంలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,మైనర్లు కు గదులు ఇవ్వకూడదన్నారు. చట్ట విరుద్ధంగా ఎవరికీ గదులు ఇవ్వవద్దని, అనుమానితుల వివరాలను వెంటనే స్థానిక పోలీసులకు తెలియజేయాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

## అప్రమత్తతోనే అగ్నిప్రమాదాల నివారణ

మధిర ఆర్.సి.ఏప్రిల్ 14 (జనంసాక్షి)
ఈ నెల 14నుంచి 20 వరకు జరగనున్న అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకొని అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించిన గోడపత్రికలను, కరపత్రాలను మధిర ఎంప్లాయిస్ కాలనీలోని ఫైర్ స్టేషన్ నందు ఇన్చార్జ్ ఫైర్ ఆఫీసర్ బండారు రాంబాబు సమక్షంలో మధిర మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ వై ప్రభాకర్ మాట్లాడుతూ అప్రమత్తతోనే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చు అని తెలియజేస్తూ ముఖ్యంగా ఈ వేసవికాలం అందరూ అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలి అని పేర్కొన్నారు. అత్యవసర సందర్భంలో మధిర ఫైర్ స్టేషన్ నెంబర్ 101 లేదా 08749-274301, 8712699284 నంబర్ లకు ఫోన్ చేసినట్లయితే ఫైర్ సిబ్బంది సకాలంలో విచ్చేసి ఆస్తినష్టం, ప్రాణనష్టం జరగకుండా చూస్తారని తెలిపారు. అనంతరం ఇన్చార్జి ఫైర్ ఆఫీసర్ బండారు రాంబాబు మాట్లాడుతూ అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా జన సమూహా కూడళ్ళలో అగ్ని ప్రమాదాల నివారణపై ఫైర్ సిబ్బందిచే ప్రమాదాలు ఎలా ఎదుర్కోవాలో తెలియజేసే విన్యాసాలు ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు, హెూమియో హాస్పిటల్ వాలంటీర్ లు చేడే సతీష్, సుగ్గల రామకృష్ణారావు, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

మధిర ఆర్సి.ఏప్రిల్14(జనంసాక్షి)
మధిర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఉదయం మధిర పట్టణ టిడిపి అధ్యక్షులు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఖమ్మం జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు, డాక్టర్ వాసిరెడ్డి రామనాథం డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామనాథం మాట్లాడుతూ భారతరాజ్యాంగ నిర్మాత భారత తొలి న్యాయ శాఖా మంత్రి, సంఘసంస్కర్త, అస్పృశ్యత, అంటరానితనం ,నిర్మూలనకు ఎంతో కృషి చేశారని, ప్రపంచ మేధావి అని కొనియాడారు. 100 సంవత్సరాల పూర్వమే కుల, మతాలకు వ్యతిరేకంగా పోరాడిన మహనుభావుడనిఅన్నారు. కానీ ఇప్పుడు కూడా కుల మతాలతో రాజకీయాలు చేస్తున్నారు కుల మతాల వల్ల దేశాభివృద్ధి, సుపరిపాలన అందించలేమని అన్నారు. అంబేద్కర్ గారి ఆశయ అడుగుజాడల్లో మన మందరం నడిచిన నాడే దేశాభివృద్ధి సమ సమాజం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ టిడిపి కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు, వార్డ్ కౌన్సిలర్ వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, ఐ టి డి పి నియోజకవర్గ అధ్యక్షులు అనుమోల సతీష్, సీనియర్ నాయకులు పాశం రామనాథం, చెన్నం స్వామి, ఛట్టు వెంకటేశ్వర్లు, వీరవల్లి కోటేశ్వరరావు, మొలకలపల్లి వినయ్, గద్దల ప్రకాశరావు, మేడా వెంకటేశ్వరరావు, బి రాయప్ప తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి



రఘునాథ పాలెం ఏప్రిల్14 (జనం సాక్షి)
భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు జిల్లా రఘునాథపాలెం మండలం బూడిదంపాడు గ్రామంలో ఘనంగా అంబేద్కర్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రముఖ అంబేద్కరిస్ట్ తాళ్లపల్లి వెంకటరత్నం మాట్లాడుతూ భారతదేశానికి ఒక అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రాసిన ఘనత అంబేద్కర్ కు మాత్రమే దక్కుతుందని స్వాతంత్రం వచ్చిన దగ్గర నుండి ఇప్పటివరకు ఏ ప్రముఖ నాయకుడి భారత దేశవ్యాప్తంగా ప్రతిష్టించలేదు కానీ మన తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్లలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారంటే ఆయన ప్రపంచ దేశాలకు ఎంత ఆదర్శమో తెలుసుకోవాలని ఆయన మార్గం లో నడవాలని ఆయన ఆశయాలను పాటించాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ షేక్ మేరా సాహెబ్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కూరపాటి మధు ఎస్టీ సెల్ యువజన అధ్యక్షుడు కేలోత్ వినయ్ గుడిబండ్ల భాస్కరరావు గుడిబండ రాయప్ప నామ ప్రశాంత్ పెంద్ర అనిల్ తాళ్లపల్లి అశోక్ గుంటి రాజ్ కుమార్ షేక్ బబ్లు పాల్గొని నివాళులర్పించారు అనంతరం గ్రామ ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసినారు.

# వేపకుంట్ల గ్రామంలో అంబేద్కర్ జయంతి



రఘునాథ పాలెం, ఏప్రిల్14 (జనం సాక్షి)
మండల వేపకుంట్ల గ్రామంలో బిఆర్ అంభేద్కర్ జయంతి నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు చేవగాని రామారావు రెంటాల దానయ్య గుర్రం సత్యనారాయణ దార శ్రీకృష్ణ దార దాసు కె.ఇజ్రాయల్ మేక రామనాధం బాణోతు వెంకా అంగోతు సురేష్ కె. సైదా రావు బుక్య నవీన్ నేలాల నాగేశ్వరావు కెన్నెర సురేష్ రెమల్లె రమేష్ బాబు గునగంటి రామారావు బోడ్డు కోటి వంగూరి వెంకటేశ్వర్లు డి వి రత్నం అయిల శ్రీనివాసరావు చిర్రా వెంకటేశ్వర్లు కురాకుల నాగేశ్యరావు బాణోతు కోటి పాలె నవీన్ పాలె నాని నేలాల పవన్ నేలాల నితిన్ నేలాల తేజ్ పాలె ప్రశాంత్ సియచ్ మనోహర్.యస్ కె అఫ్రిది వి.నివాస్ బి. కిషోరో బి. గని ఎ. గోపి ఎ. సంతోష్ ఎ.మురళి ఎ. అకాష్ చెక్కల వేణు లేళ్ళ తరుణ్ బోడ సాయి మిక్కిలి డెవిడ్ పాలె ప్రవీణ్ పాలె సందిప్ బి. శివ యన్.విక్రమ్ ఆర్ అనిల్ కంటు మహేష్ తదితరులు పాల్గోన్నారు.

## కొండమల్లేపల్లి పోలీసుల తనిఖీలలో నగదు పట్టివేత ఎస్ఐ రామ్మూర్తి

కొండమల్లేపల్లి ఏప్రిల్ 14 జనం సాక్షి :



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కొండమల్లేపల్లి సర్కిల్ పరిధిలో పోలీసులు నిఘాను కట్టు దిట్టం చేశారు రాజకీయ పార్టీల కదలికలపై నిఘాను ఉంచారు మండల వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో పోలీసులు నిఘాను ఏర్పాటు చేసి నగదు, ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేలా డబ్బు, మద్యం పంపిణీ పై తనిఖీలు చేస్తున్నారు ఎన్నికల నిర్వహణలో ఆది నుంచి తుది వరకు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు, ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నారు పార్లమెంట్ఎ న్నికల నియమావళిలో భాగంగా ఆదివారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వద్ద వాహనాలను తనిఖీలలో ముగ్గురు వ్యక్తుల వద్ద ఎలాంటి ఆధారాలు లేకుండా ఉన్న రూ. 2,71,000ల నగదును పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధారాలు లేకుండా ఎవరైన నగదు, బంగారం తీసుకువెళ్లినా, బెల్ట్ షాపులు నిర్వహించిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్ఐ రామ్మూర్తి హెచ్చరించారు.

## జై భీమ్ అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

చింతలపాలెం (జనంసాక్షి)



సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం, దొండపాడు గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జై భీమ్ అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు ఘనంగా జరిపారు,అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు,మిఠాయిలను పంచారు,కార్యక్రమాన్ని ఉద్దేశించి పెద్దలు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మార్గాన్ని అనుసరించి యువత ముందుకు వెళ్లాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు,గ్రామ ప్రజలు,యువకులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించిన మాజీ మంత్రి ఆర్డీఆర్

సూర్యాపేట ప్రతినిధి( జనంసాక్షి):



భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద గల ఆయన విగ్రహానికి మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆర్డీఆర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూప కల్పనలో ఆయన చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు.ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగు జాడలలో నడవాలని కోరారు.నేటి యువత అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు.ప్రతిఒక్కరూ రాజ్యాంగం ద్వారా తమ హక్కులను పొందుతున్నారంటే అంబేద్కర్ వల్లనే అని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, పలువురు పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలు..

### - నివాళులు అర్పించిన పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాధం

పినపాక, ఏప్రిల్ 14(జనం సాక్షి):



బడుగు,బలహీన, మైనారిటీ వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత,రాజనీతిజ్ఞుడు,భారత రత్న డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాధం నేతృత్వంలో ఏడూళ్ల బయ్యారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఆ మహనీయుని చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గొడిశాల రామనాధం మాట్లాడుతూ...ప్రపంచ దేశాల్లో ఉన్నతమైన రాజ్యాంగ వ్యవస్థను నిర్మించడంలో,స్వాతంత్ర భారత దేశంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కులాలకు,మతాలకు అతీతంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవనం గడపాలని ఆశించి భావితరాలకు సమ సమాజాన్ని అందించాలని కాంక్షతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాజంలో అణిచివేతకు గురైన అనేక అట్టడుగు వర్గాల శ్రేయస్సు కోసం, మహిళల హక్కుల కోసం పోరాటాలు చేసి రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. ఆ మహనీయుని ఆలోచన విధానాన్ని సమ సమాజానికి తెలియపరచడం కోసం కుల,మత, వర్గ రహిత ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్బంగా తెలిపారు.ఈ కార్యక్రమం లో నియోజకవర్గం మైనారిటీ సెల్ కన్వీనర్ ఎండీ భషీరుద్దీన్, మండల ఉపాధ్యక్షులు కొంబత్తిని శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొమరం రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొమరం వెంకటేశ్వర్లు,ఎస్ టీ సెల్ మండల ప్రెసిడెంట్ యాలం బుజ్జిబాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి, గొట్టేముక్కల స్వతంత్రం రెడ్డి, గంగిరెడ్డి వెంకట్ రెడ్డి, టీపీవైసీ సోషల్ మీడియా కో కన్వీనర్ అచ్చా నవీన్, కోడెం రామ్ మోహన్ రావు, నిట్టా వెంకటేశ్వర్లు,గుంటుపల్లి బిక్షపతి,నవ్వాతి శ్రీను, గోగ్గేల అబ్బయ్య, జిమ్మిడి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 138వ జయంతి వేడుకలు

మర్రిగూడ, ఏప్రిల్ 14, జనం సాక్షి:



ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 138 వ జయంతి వేడుకలు ఆదివారం మర్రిగూడ మండలం తమ్మడపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు, ప్రపంచ మేధావి. ఆలోచనపరుడు తత్వవేత్త భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133 వ జయంతి ప్రపంచవ్యాప్తంగా స్ఫూర్తి నింపుతున్న చరిత్రక ఉత్సవం, అంబేద్కర్ నిరంతర అధ్యయనం, మానవతావాదం, ఆయన చూపుదు వేలు ప్రపంచానికి ప్రశ్నోపనిషత్ వంటిది, ఇంకా దేశవ్యాప్తంగా గ్రామాలలో కొనసాగుతున్న అంటరానితనం పూర్తిగా రూపుమాపాలని, అంబేద్కర్ మనస్మృతి భావజాలానికి ప్రత్యామ్నాయంగా భారత రాజ్యాంగ ని రూపొందించారని, ఆయన పాండిత్యం విజ్ఞత మానవతా దృష్టి బౌద్ధ నీతి సమ సమాజ భావన భారత రాజ్యాంగంలో సముచితంగా సమయం సమన్వయించబడ్డాయి, అంబేద్కర్ కుల నిర్మూలన భావం, అహింస తత్వం, ఎంతగానో కృషి చేశారని కొంతమంది మాట్లాడుతూ అన్నారు, నూతన తమ్మడపల్లి అంబేద్కర్ కమిటీ అధ్యక్షునిగా శిలుముల సాయికుమార్ , ఉపాధ్యక్షుడిగా చెల్లం బాలకృష్ణను ఎన్నుకున్నారు, అంబేద్కర్ కమిటీ అధ్యక్షులు చెల్లం నర్సింగ్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో చెల్లం పాండురంగారావు, చెల్లం సుందర్ రావు, సిలుముల వెంకటయ్య, జిల్లా బాలకృష్ణ, కొట్టం మల్లేష్, కొట్టం శ్రీనివాస్ యాదవ్, కొట్టం జలంధర్, మహమ్మద్ అబ్దుల్ రజాక్, యంజాల యాదగిరి, శ్రీను, అనిల్, చెల్లం పవన్, జిల్లా మహేష్, చెల్లం వెంకటయ్య, జిల్లా శివ, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనా విధానాలతో ముందుకు సాగాలి

### రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనా విధానంతో సమాజంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు.ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పీపుల్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో రైతు బజార్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడారు.ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భారత దేశానికి అందించిన రాజ్యాంగ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు.ఆయన మనందరికీ కల్పించిన హక్కులతో సమాజంలో దళితులంతా నేడు ఉన్నతంగా జీవిస్తున్నారన్నారు.దళిత బడుగు బలహీన వర్గాల ప్రజలకు రాజ్యాంగం అందించిన ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలని ఆకాంక్షించారు.అనంతరం పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో పీపుల్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి గత 14 రోజులుగా జ్ఞాన దీక్ష తీసుకున్న అంబేద్కరిస్టులు తమ దీక్షను విరమించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ పేరుమాళ్ళ శ్రీనివాస్, పీపుల్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు జంగం కరుణాకర్, ఎస్ఎస్పి అధ్యక్షులు అనుమలపురి కృష్ణ, బిఎస్ఐ అధ్యక్షులు గట్టు గోపి, జ్ఞాన దీక్ష చేపట్టిన అంబేద్కరిస్టులు నామ నాగయ్య, కట్ల మురళి, బొప్పని అనిల్, బొప్పని సృజన్, కోడిరెక్క సుదర్శన్, సుధాకర్ల, అనుమలపురి జానకిరాములు,లింగం రామకృష్ణ,నామ సైదమ్మ, కట్ట సైదులు తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న నాలుగు ట్రాక్టర్లు సీజ్

నేరేడుచర్ల (జనంసాక్షి):

మండలంలోని దాసారం నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లను ఆదివారం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ నాయక్ తెలిపారు. అక్రమంగా ఎవరైనా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# ఘనంగా బిఆర్ అంబేద్కర్ 133 వ జయంతి ఉత్సవాలు

హుజూర్ నగర్, ఏప్రిల్ 14 (జనంసాక్షి):



మాల మహానాడు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో హుజూర్ నగర్ అడ్డరోడ్డు సెంటర్లోఅని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని మాల మహానాడు పట్టణ అధ్యక్షుడు దగ్గుపాటి బాబురావు అధ్యక్షతన ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలమాలలతో ఘన నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత సామాజిక చైతన్య విప్లవ నాయకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ రూపశిల్పి, నవ భారత నిర్మాత చైతన్య భారత రాజ్యాంగ రచయిత, అణగారిన వర్గాలలో, సాంఘీక, రాజకీయ, నిత్య సమర శేలి, భారతరత్న డా,,బాబా సాహెబ్ అంబేద్కర్ ,చరిత్ర తత్వశాస్త్రాలు ఆమూలాగ్రం అధ్యయనం చేసి ప్రజల ఆర్తిని అందుకొని అసమానతలు,ఆర్ద్రత, ఆకలి పై అవిశ్రాంత పోరాటం చేసి నవ భారత నిర్మాణానికి పునాదులు వేశారని అన్నారు. సమగ్రమైన మార్పుకు అనేకమైన సామాజిక రాజకీయ ఉద్యమాలు ప్రయోగాలు కలిపించిన ఏకైక వ్యక్తిగా అంబేద్కర్ నిలిచారన్నారు. మహిళా హక్కులు పౌర హక్కులు తో పాటు స్టేట్ సోషలిజానికి బీజం వేశారని అన్నారు. అత్యుత్తమమైన భారత రాజ్యాంగాన్ని ప్రజలకు అందించి సమ్మిళిత రాజ్య స్థాపనకు బలమైన పునాదివేశారన్నారు. ఈ కార్యక్రమంలో పివి రావు మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షులు పోతుల జ్ఞానయ్య, జిల్లా కార్యదర్శి ఇట్టి మల్ల బెంజిమెన్, జిల్లా ఉపాధ్యక్షులు గొట్టిముక్కల రాములు, జిల్లా కార్యదర్శి దాసరి పున్నయ్య. కొమ్ము శీను. దాసరి ధనమూర్తి,బోల్లెద్దు ధనమ్మ జైలు. చిలక బత్తిని సౌజన్య ధనంజయ్. లచ్చి మల్ల నాగేశ్వరరావు, కోల్లపూడి చంటి శ్రీనాథ్.పాలడుగు రాజు. చప్పిడి సైదులు. రాష్ట్ర అధ్యక్షుడు లచ్చి మల్ల నరసింహారావు. రాష్ట్ర అధ్యక్షురాలు సరూప. అంతోటి జ్యోతి. రాష్ట్ర కార్యదర్శి చప్పిడి సావిత్రి.పాశం నరసింహారావు. జెట్టి ప్రసాద్. ఇట్టి మల్ల శీను. బోల్లెద్దు నారాయణ. లచ్చిమల్ల హరీష్. నూక తొట్టి ప్రమోద్ కుమార్.బండి భాస్కర్. అనిల్. రంజిత్. తాళ్ల ప్రసాద్.వీసం రాములు. రాము. గొబ్బి రాము.ఉండేటి కిషోర్, అనిల్. ఉండేటి ప్రవీణ్.బొల్లెద్దు అరుణ్, వంశీ. క్రాంతి కుమార్. పాలడుగు వెంకటేశ్వర్లు. చెన్నకేశవులు. వినోద్. క్రాంతి కుమార్. మెండం పెద్ద లచ్చినరసు, పలుకూరి పున్నయ్య. సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా వెన్నమనేని రవీందర్ రావు నియామకం

**విద్యార్థి నాయకుడి నుంచి పార్టీలో క్రియాశీల నాయకునిగా ఎదిగిన నాయకుడు**

**ఎన్ఎస్ యు ఐ, యూత్ అధ్యక్షునిగా, మండల పార్టీ అధ్యక్షునిగా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా సేవలు**

**30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి వీర విధేయుడుగా సేవలందిస్తున్న రవీందర్రావు**

**మర్రిగూడ మండల కాంగ్రెస్లో ట్రబుల్ షూటర్ గా పేరుగాంచిన రవీందర్రావు**

**ప్రజాసేవ లక్ష్యంగా పనిచేస్తున్న నాయకుడు**

మర్రిగూడ, ఏప్రిల్ 14, జనం సాక్షి:



నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా మర్రిగూడ మండలం రాంరెడ్డి పల్లి గ్రామానికి చెందిన వెన్నమనేని రవీందర్ రావు నియమించినట్లు జిల్లా అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ నియామక పత్రాన్ని అందించారు, కాంగ్రెస్ పార్టీకి 30 ఏళ్లుగా వీర విధేయుడుగా సేవలు అందిస్తున్న రవీందర్ రావు, విద్యార్థి నాయకుడి నుంచి పార్టీలో క్రియాశీల నాయకునిగా ఎదిగిన నాయకుడు, ఎన్ ఎస్ యు ఐ, యూత్ మండల అధ్యక్షునిగా, కాంగ్రెస్ మర్రిగూడ మండల అధ్యక్షుడిగా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా పార్టీకి సేవలు అందించారు, మర్రిగూడ మండల కాంగ్రెస్లో ట్రబుల్ షూటర్ గా మంచి పేరున్న నాయకుడు, ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తున్న నాయకుడు రవీందర్ రావు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తూ, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో పార్టీని మరింత బలోపేతం కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు,




# భాజపా అనుబంధ సంఘాల కమిటీల ఎన్నిక



చండూరు, ఏప్రిల్ 14, (జనం సాక్షి) భాజపా పార్టీ చండూరు పట్టణ, అనుబంధ సంఘాల కమిటీలను ఆదివారం పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ సమక్షంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సోమనసింహ గుప్తా,ఓ బి సి రాష్ట్ర అధికార ప్రతినిధి కోమిటి వీరేశం, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి నకిరేకంటి లింగస్వామి గౌడ్ లు నూతనంగా ఎన్నికైన నాయకులకు నియామక పత్రాలు అందజేశారు. దళిత మోర్చా ఓబీసీ మోర్చాల పూర్తిస్థాయి కమిటీలను ఏర్పాట్లను పరిశీలించారు.దళిత మోర్చా అధ్యక్షుడుగా ఇరిగి లక్ష్మయ్య. ప్రధాన కార్యదర్శులుగా దుబ్బ గణేష్, పేర్ల గురుస్వామి,ఓబీసీ మున్సిపల్ అధ్యక్షులుగా గండు శ్రీకాంత్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా భూతరాజు రాజశేఖర్, గొలుగూరు వెంకన్న,లకు నియామక పత్రాలు పొందారు. ఈ కార్యక్రమంలో ఓ బి సి జిల్లా కోశాధికారి బోడ ఆంజనేయులు, బీజేవైఎం రాష్ట్ర నాయకుడు భూతరాజు శ్రీహరి, ఇరిగి ఆంజనేయులు, మున్సిపల్ బిజెపి ప్రధాన కార్యదర్శి బొబ్బిలి శివ యాదవ్, దుస్స గణేష్ పాల్గొన్నారు.

# ఐఎన్టియుసి ఆధ్వర్యంలో ఘనంగా బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుక

హుజూర్ నగర్, ఏప్రిల్ 14 (జనంసాక్షి):



పట్టణంలోని స్థానిక ఇందిరా భవన్ లో పట్టణ ఐఎన్టియుసి అనుబంధ సంఘాల అధ్యక్షుల, కార్యదర్శుల సమావేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకను ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐ ఎన్ టి యు సి రాష్ట్ర జనరల్ సెక్రటరీ యరగాని నాగన్న గౌడ్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి రాజకీయ ఆర్థిక సామాజిక రంగంలో సమన్యాయం ఉండాలని, రాజ్యాంగాన్ని నిర్మించిన భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి జరుపుకోవడం గర్వకారణం అన్నారు. విశ్వ విజ్ఞాన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నవభారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అంబేద్కర్ చిత్రపటానికి పలువురు నాయకులు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య, హుజూర్ నగర్ మండల అధ్యక్షులు మేళ్ళచెరువు ముక్కంటి, నాయకులు చింతకాయల రాము, గరిడేపల్లి మండల అధ్యక్షులు వల్లపుదాసు రాజు, నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు చప్పిడి సావిత్రి, పోతనబోయిన రాంమ్మూర్తి, %ాౌజ% గోడమ్సు యూనియన్ అధ్యక్షులు కందుల వేంకటేశ్వర్లు, రైస్ మిల్ల్ డ్రైవర్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ మేకపోతుల వీరబాబు, లోకల్ ఆటో యూనియన్ అధ్యక్షులు కేశరాజు గోపి, కాల్వ పెద్ద వేంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

చిట్యాల(జనం సాక్షి) చిట్యాల పట్టణ కేంద్రంలోనీ డా" బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాలులు అర్పించిన బిజెపి జిల్లా అధ్యక్షులు డా" నాగం వర్షిత్ రెడ్డి అనంతరం మాట్లాడుతూ రాజ్యాంగ సృష్టికర్త బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా స్మరించుకోవడం ఎంతో అదృష్టంగా భావించుకోవాలి దేశ భావితరాల కోసం భారతదేశ ప్రజల కోసం ఎంతో కృషి చేసిన గొప్ప మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశాయ సాధన కోసం అయన అడుగుజాడలో నడుచుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో చిట్యాల పట్టణ అధ్యక్షులు కూరెళ్ళ శ్రీను టౌన్ జనరల్ సెక్రెటరీ గంజి గోవర్ధన్ ఈడుగుల మల్లేష్. టౌన్ ఉపాధ్యక్షులు పాల రవి వర్మ. టౌన్ కార్యదర్శి పంగరక శ్రవణ్. టౌన్ యువమోర్చా అధ్యక్షులు నీలం నరేష్ యాదవ్. ఉపాధ్యక్షులు నూకేష్ యాదవ్ దగ్గుల సాయి గణేష్ ఎస్సీ మోర్చా టౌన్ అధ్యక్షులు జోగు శేఖర్ సీనియర్ నాయకులు గోసిక వెంకటేష్ ఎస్ టి మోర్చా టౌన్ అధ్యక్షులు ఉంగ్రాతి రాజు బందేల శ్రీకాంత్, ఉదరి గిరి,గురిజ రాజు,బరాల రాంచరణ్ తదితరులు



# ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

ఖమ్మం అర్బన్, ఏప్రిల్14(జనంసాక్షి)

ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఆదివారం కలెక్టర్, ఖమ్మం అర్బన్ పరిధిలోని ఖానాపూర్ సర్వే నెంబర్ 37 లో ప్రభుత్వ స్థలాల పరిరక్షణ చర్యలను తనిఖీ చేశారు. స్థలాలకు ఏర్పాటుచేసిన ఫెన్సింగ్, సిసి కెమెరాలు పరిశీలించారు. విలువైన ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలు కాకుండా చూడాలన్నారు. ఫెన్సింగ్ చేసి, రక్షణ చేసిన స్థలాల్లో స్థానిక పిల్లలు, యువతకు క్రీడాప్రాంగణాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గుర్తించిన ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం కాకుండా ఫెన్సింగ్, సిసి కెమెరాల ఏర్పాటు తదితర చర్యలు వెంటనే చేపట్టి, నిఘా పెట్టాలన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, అధికారులు తదితరులు ఉన్నారు.

# 133 మూడవ అంబేద్కర్ జయంతి వేడుకలు

వలిగొండ ఏప్రిల్ 14 జనంసాక్షి

మండల కేంద్రం పరిధిలోని గురునాథపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి పురస్కరించుకొని వలిగొండ మండల జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత నేత అని బడుగు బలహీన వర్గాలకు స్ఫూర్తిదాయకమని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జక్క స్వామి తోట భాస్కర్ కుమారస్వామి బాల నరసింహ జక్కభవాని తోట రమేష్ శేఖర్ రవి అశోక్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఏపీ సీఎం జగన్ పై దాడి చేయడం సిగ్గుచేటు

## -తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు సాముల రాంరెడ్డి



హుజూర్ నగర్, ఏప్రిల్ 14 (జనం సాక్షి): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై దాడి చేయడం సిగ్గుచేటని తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు ప్రముఖ న్యాయవాది బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రామ్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ పై టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అనుచరులు దాడి చేసి గాయపరిచారని ఆరోపించారు. త్వరలో జరగనున్న ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో జగన్ కి పెరుగుతున్న ఆదరణను చూసి తట్టుకోలేక మూకల తో దాడి చేయించారని ఆరోపించారు. టిడిపి నేతలు ఎన్ని కుయుక్తులు పన్నిన రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ లో మళ్లీ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. చేతగాని దద్దమ్మలు టిడిపి నాయకులు, ధైర్యంగా జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కోలేక టిడిపి కార్యకర్తల చేత దాడి చేయించి గాయపరుస్తున్నారని విమర్శించారు. ఐదు సంవత్సరాల కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అగ్రస్థానంలో నిలిపినాడని అన్నారు. ఆంధ్రప్రదేశ్లో అనేక పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి లక్షల కోట్లు ఖర్చు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కిందని అన్నారు. ఏపీలోని ప్రతి కుటుంబానికి జగన్ మోహన్ రెడ్డి అండగా ఉన్నాడని అన్నారు. మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశారని పేర్కొన్నారు. మళ్లీ జగన్ అధికారంలోకి రావాలని ఆంధ్రప్రదేశ్ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. జగన్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించి చంద్రబాబు హత్య రాజకీయాలను తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు.

## లినాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో కూలీలకు 200 రోజులు ఉపాధి హామీ పనులు కల్పించాలి..

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిలిమట్టిపల్లి సైదులు**

నేరేడుచర్ల (జనంసాక్షి): నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో సాగర్ జలాలు రాకపోవడంతో 30% మాత్రమే వరి పొలాలు నాట్లు పెట్టారని,దీంతో పనులు లేక వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వ్యవసాయ కూలీలను ఆదుకునేందుకు ప్రభుత్వం 200 రోజులు నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలోని గ్రామాలలో ఉపాధి హామీ పనులు కల్పించి వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు.సోమవారం మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలో సాగర్ జలాలు రాకపోవడంతో అక్కడక్కడ బోర్లు, బావులు ఉన్న దగ్గరే వరి పంటను సాగు చేశారని అన్నారు. వ్యవసాయంపై ఆధారపడిన వ్యవసాయ కార్మికులు వ్యవసాయ పనులు లేకపోవడంతో దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ప్రాంతంలో కూలీలను ఆదుకునేందుకు ప్రభుత్వం 200 రోజులు ప్రతి కుటుంబానికి ఉపాధి పని కల్పించి కూలీలను ఆదుకోవాలని అన్నారు. ఆయకట్టు పరిధిలో అనేక గ్రామాలలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని ప్రభుత్వం వెంటనే సాగర్ జలాల ద్వారా నీటిని విడుదల చేసి లిఫ్టుల ద్వారా చెరువులు, కుంటలను నింపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు అల్వాల శ్రీధర్, బూడిగ ధనుంజయ్ గౌడ్, తెలంగాణ రైతు సంఘం మండల నాయకులు సిరికొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి



నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 14,(జనం సాక్షి) డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అదేవిధంగా భారత ఆహార సంస్థ నలగొండ డివిజనల్ మేనేజర్ సుశీల్ కుమార్ సింగ్, ఆ సంస్థ ఏజీఎం రతీష్ చంద్రన్, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రఘుపతి రాజశేఖర్, శంకర్ ,సతీష్ రెడ్డి, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి, ఓటు అవగాహన ర్యాలీ




నేరేడుచర్ల (జనంసాక్షి): నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఓటు అవగాహన ర్యాలీ 2కె రన్ కార్యక్రమం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథి నేరేడుచర్ల ఎస్సై రవీంద్ర నాయక్,క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి, జోన్ చైర్మన్ ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి, డిస్టిక్ చైర్ పర్సన్ బట్టు మధు, క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఓటు అవగాహన ర్యాలీని ఎస్సై, క్లబ్ అధ్యక్షుడు ప్రారంభించారు.సిపిఎం కార్యాలయంలో : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి పలువురు ఘనంగా నివాళులర్పించారు. వామపక్ష నాయకులు ధూళిపాల ధనుంజయ నాయుడు, కొదమగుండ్ల నాగేష్, ఇంజమూరి మల్లయ్య, చిలక రాజు శీను, వెంకట్, ఎడ్ల సైదులు, జెమిని తదితరులు పాల్గొన్నారు.పెంచికల్ దిన్న గ్రామంలో : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్సై రవీందర్ నాయక్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలోఅరుణ్, శ్రీనివాసులు,చంద్రయ్య, భార్గవ్ సైదులు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలోలి: నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు వాసపల్లయ్య, సయ్యద్ హుస్సేన్ పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.వైకుంఠపురం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వనపట్ల శోభ, తక్కెళ్ళ నాగార్జున,రాపోలో నవీన్ కుమార్,రంజిత్ కుమార్,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఉగాది మహా నంది జాతీయ గౌరవ పురస్కారం అందుకున్న కుమారి తండ బింధుశ్రీ



ఆత్మకూర్(ఎం) ఏప్రిల్ 14 (జనంసాక్షి) త్యాగ రాయ గానసభ హైదరాబాద్ వేదికగా నిర్విహించిన తెలుగు వెలుగు ఉగాది జాతీయ పురస్కారాల మహోత్సవం లో పల్లెర్ల గ్రామనికి చెందిన తండ పాండు కుమార్తె తండ బింధుశ్రీ కూచిపూడి నృత్య కళారంగం లో మహా నంది జాతీయ గౌరవ పురస్కారం అందుకుంది ఇంతటి అరుదైన గౌరవం పొందిన చిన్నారికి శ్రీ విరాట్ విశ్వ విజ్ఞానఅధ్యాత్మిక దార్మిక కళా పరిషత్ సి హెచ్ వెంకటేశ్వర్లు సభ్యులు పత్యేక శుభాకాంక్షలు తెలిపారు.



## నూతన కమిటీ ఎన్నిక

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): సూర్యాపేట తాలూకా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కమిటీని జిల్లా కేంద్రంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా బోనాల రవీందర్, ఉపాధ్యక్షులుగా కక్కిరేణి చంద్రశేఖర్, కార్యదర్శిగా కొత్త ఆంజనేయులు, సహాయ కార్యదర్శిగా పోతుగంటి నరసింహారావు, కోశాధికారిగా చల్లా అశ్వినిలను ఎన్నుకున్నారు.ఎన్నికల అధికారిగా మాజీ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు వ్యవహరించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఏకగ్రీవానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.రైస్ మిల్లర్ల సమస్యలు, రైతు సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తామని అన్నారు.

## ఐఎన్టీయుసీ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఆదివారం జిల్లా కేంద్రంలోని ఐఎన్టీయుసీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఐఎన్టీయుసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కళ్లేపల్లి నరేష్ మాట్లాడుతూ భారతదేశ ప్రజలకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.దేశ ప్రజలందరికి రాజ్యాంగం ఫలాలు అందాలని అన్నారు.రాజ్యాంగం ప్రకారం అందరికి అన్ని రంగాలలో సముచిత స్థానం దక్కే విధంగా పరిపాలన ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మీసాల ప్రసాద్, వంశీ, అనిల్, ప్రసాద్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కేశవ్ కు పరామర్శ

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): ఇటీవల గుండె సంబంధిత శస్త్ర చికిత్స చేయించుకున్న జర్నలిస్టు రాపర్తి కేశవ్ గౌడ్ ను ఆదివారం రాపర్తి వంశస్థులు పరామర్శించారు.జిల్లా కేంద్రంలోని మానస నగర్ లో ఆయన స్వగృహంలో పరామర్శించి ఆరోగ్య, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ఆర్థిక చేయూతను వారు అందించారు.పరామర్శించిన వారిలో తెలంగాణ ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్,రాపర్తి రమేష్, రాపర్తి రాము, కక్కిరేణి ఆనంద్,రాపర్తి సంజయ్, మంత్రి మదార్ తదితరులున్నారు.



## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




దేవరకొండ జనం సాక్షి ఏప్రిల్ 14 దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలను ఘనంగా జరిపారు.అధ్యక్షుడు ఎన్విటి, కోశాధికారి కృష్ణ కిషోర్,సభ్యులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించినారు.అనంతరం అధ్యక్షుడు %చీము% మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, కుల నిర్మూలన కోసం ఎంత కృషి చేశాడని, అతను స్వాతంత్ర భారతదేశం మొట్టమొదటి కేంద్ర న్యాయ శాఖ మంత్రిని, రాజ్యాంగ శిల్పి అలాంటి గొప్ప మహనీయుల జయంతి వర్ధంతులను చేసుకోవాలని, వారి ఆశయ సాధనకై యువత ఎప్పుడు ముందుండాలని సందర్భంగా వారు అన్నారు. అనంతరం దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## కొండమల్లేపల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



కొండమల్లేపల్లి ఏప్రిల్ 14 జనం సాక్షి :

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం నాడు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ దళిత బహుజన అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు, దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి, న్యాయ కోవిదుడు, స్వాతంత్ర్య భారతావనిని ప్రజాస్వామ్య పునాదులపై సాంఘిక, ఆర్థిక, రాజకీయ, స్వేచ్ఛలను ప్రసాదించిన మహనీయుడు ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను జరుపుకోవడం మన అదృష్టమని అన్నారు. అట్టడుగు,బలహీన వర్గాల వారికోసం తన జీవితాన్ని మొత్తం త్యాగం చేసిన వ్యక్తి అంబేద్కర్ అని తెలిపారు అంటరానితనం, కుల వివక్ష వంటి వాటిని సువిశాల భారతదేశం నుండి తరిమికొట్టే విధంగా ఆయన చేసిన కృషిని కొనియాడారు.మన భవిష్యత్తు మనమే నిర్ణయించుకునేలా అందరికీ సమానంగా ఓటు హక్కును అంబేద్కర్ మనకు కల్పించారని తద్వారా దేశ భవిష్యత్తును కూడా మనమే నిర్ణయించవచ్చు తెలిపారు ఆ మహనీయుని ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాలను మనందరం ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఊట్కూరి వేమన్ రెడ్డి, జడ్పిటిసి సలహాదారు పసునూరి యుగేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మాడ్గుల యాదగిరి, పెద్దిశెట్టి సుధాకర్, కోట్ల జగదీష్, నీలం శ్రీనివాస్, నాయిని ప్రభాకర్ రెడ్డి, బొడిగె శంకర్ గౌడ్, ముడావత్ మంగ్యా నాయక్, అందుగుల ముత్యాలు, అందుగుల లింగయ్య, వస్కుల బక్కులు, పగిళ్ల శోభన్ బాబు, జయశంకర్, సంగెపు మురళి, వరికుప్పల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ బిజెపి జిల్లా కార్యాలయంలో

# ఓబీసీ మోర్చా కార్యవర్గ సమావేశం



నల్గొండటౌన్, ఏప్రిల్ 14(జనంసాక్షి)

నల్లగొండ బిజెపి జిల్లా కార్యాలయంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సమావేశం జరిగినది. ఈ కార్యక్రమంలో ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది, వారు చేసిన సేవల గురించి కొనియాడారు తదుపరి జరిగిన సమావేశంలో కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలు మరియు బీసీ కులస్తులను ఆర్థికంగా మరియు సామాజికంగా అభివృద్ధి పథంలో నడపడానికి విశ్వకర్మ యువజన పథకం ద్వారా 18 కులాలకు చేతివృత్తు దారులకు ఎలాంటి పూచికతలేని రుణ సదుపాయాలు కల్పిస్తున్నారు కేంద్ర క్యాబినెట్లో బీసీ సామాజిక వర్గాలకు చెందిన 27 మందికి కేంద్ర మంత్రులుగాను చేసి బీసీ సామాజిక వర్గాలను ఎలా అభివృద్ధి చేయాలో వివరిస్తూ సామాజిక స్ఫూర్తిని చాటారు మరియు మహిళలు మహిళలకు 33% రిజర్వేషన్ ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం యొక్క గొప్పతనాన్ని చాటారు ముస్లిం మహిళలకు త్రిపుల్ తలాక్ ను నిషేధిస్తూ మహిళల అభ్యున్నతికి తోడ్పడడం చేశారు మరియు నిరుపేద ఆడపడుచులకు ఉచిత ఊజ్వాల గ్యాస్ కనెక్షన్లు దేశవ్యాప్తంగా ఇచ్చారు మరీ ముఖ్యంగా మన తెలంగాణ ప్రాంతంలో ఉన్న బీసీలకు బిసి ముఖ్యమంత్రిని ప్రకటించిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని పలువురు ప్రముఖుల కొనియాడారు కావున రాబోయే పార్లమెంటు ఎలక్షన్లో విశ్వ గురువుగా నిలిచిన నరేంద్ర మోడీ కమలం పువ్వు గుర్తు ఓటు వేసి శానంపూడి సైదిరెడ్డిని గెలిపించాలని ఓబీసీ మోర్చ నల్లగొండ జిల్లా శాఖ తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి కార్యదర్శి జక్కల రాజు యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తీరం దాసు కనకయ్య ఏరుకొండ హరి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసోజు యాదగిరి, చారి వనం మదన్మోహన్, కోమట వీరేశం, ముంగి ధనంజయ్, ముల్కలం శంకర్, నేతల వెంకటేశ్ యాదవ్, అనిల్ యాదవ్ కొండేటి శేఖర్, తిరుమల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కార్యాలయంలో

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు






నల్గొండటౌన్, ఏప్రిల్ 14(జనంసాక్షి)

బిజెపి జిల్లా కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలవేసి ఘన నివాలులు అర్పించి అనంతరం స్థానిక డీఈఓ కార్యాలయం వద్ద గల బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన బిజెపి పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారిని స్మరించుకుందాం, ఈరోజు ఇంత స్వేచ్ఛగా ఇంత స్వాతంత్రంగా ఉంటున్నామంటే ఆయనే పెట్టిన భిక్ష అనే అనుకోవాలి ఓటు మన ఆయుధం ఆ ఓటును వినియోగించుకునేలా చేసిన ఆ గొప్ప మహనీయుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్ కిసాన్ మోర్చ జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, మాదగాని శ్రీనివాస్ గౌడ్, పిల్లి రామరాజు యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి కోశాధికారి ఫకీరు మోహన్ రెడ్డి కార్యదర్శి పాశం శ్రీనివాస్ రెడ్డి ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాదగిరి చారి, దళిత మోర్చ రాష్ట్ర నాయకులు పోతేపాక సాంబయ్య, గడ్డం మహేష్ పెరికముని,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రావిరాల కాశమ్మ యువమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘపాక రాంబాబు ,చింతా ముత్యాలరావు, బాకి నరసింహా దుబ్బాక మల్లేష్,నల్గొండ మండల అధ్యక్షుడు బొగరి అనిల్, నిమ్మల సుధాకర్ రెడ్డి శాంతి స్వరూప్ దుబ్బాక సాయి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):

భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆ సంఘ జిల్లా అధ్యక్షులు గులాం జహంగీర్ మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణ స్థాపన జరగాలన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లేందుకు టీఆర్టీఎఫ్ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సతీష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి వి.గురవయ్య, కార్యవర్గ సభ్యులు ప్రదీప్ కుమార్, ఉపేందర్ రెడ్డి, వాసు, వీరారెడ్డి, జమాల్, డేవిడ్, శ్రీను, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అడుగు జాడల్లో నడవాలి..



చింతపల్లి ఏప్రిల్ 14(జనంసాక్షి)

ప్రతిఒక్కరూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అడుగు జాడల్లో నడవాలని నల్ల ప్రసాద్ అన్నారు.చింతపల్లి మండల కేంద్రంలో డా బి ఆర్ అంబేద్కర్ 133 వ జయంతిని పురస్కరించుకుని భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు..నల్ల ప్రసాద్ మాట్లాడుతూ భారత దేశాన్ని యితర దేశాల నుండి కాపాడాలంటే భారత పౌరులకు శిక్షణను ఇచ్చి సైనికులు గా తయారు చేసినపుడే రక్షణసాధ్యం .అలాగే భారత దేశంలో పిడించ బడుతున్న ,అనిచివేయబడుతున్న, మరియు దాడులకు గురవుతున్న ప్రజలను రక్షించాలంటే అంబేద్కర్ ఆలోచన విధానంతోనే సాధ్యమవుతుంది.ఈకార్యక్రమంలో వింజమూరి క్రృష్ణ, పెద్దయ్య, జగన్, రవి , యేసు, శంకర్, సదానందం, ఆంజనేయులు, మొగులయ్య, సాయికుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు...



## ఆదర్శ వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ..

చింతపల్లి ఏప్రిల్ 14(జనంసాక్షి)
చింతపల్లి మండల కేంద్రంలోని వున్న ఆదర్శ వృద్ధాశ్రమంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మాల మహానాడు కార్యకర్తలు పండ్ల పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో నల్లవెల్లి సదానందం, పంబలి యాదగిరి, నల్లవెల్లి సైదులు,కార్తీక్, ఆనంద్, ప్రభాకర్,సురేష్,శివ, ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

### పార్లమెంటు ఎన్నికల్లో

## బిజేపీని గెలిపించాలి



చింతపల్లి ఏప్రిల్ 14(జనంసాక్షి) రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గా శానంపూడి సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీజేపీ మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ అన్నారు..చింతపల్లి మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో బీజేపీ మండల సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్ పాల్గొన్ని ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలంతా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెన్నంటే ఉన్నారని ఆయన అన్నారు మే 13వ తేదీన తెలంగాణ రాష్ట్రంలో జరిగే పార్లమెంటు ఎన్నికలలో తెలంగాణ లో 17 కు 17 సీట్లు గెలిచి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి కానుకగా ఇవ్వాలని అందుకు మండలంలోని కార్యకర్తలు అంతా కలిసికట్టుగా సైనికుల పనిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి ఎగిరిశెట్టి అనిత ,బొడ్డు శ్రీనివాసులు, సీనియర్ నాయకులు కుకడపు రామకృష్ణ, ధరణిపతి రమణ రావు,గోపిడి అనిల్ రెడ్డి, సముద్రాల నగేష్, బొడ్డు మహేష్ ,,కట్ట సైదులు,, గాదరీ జంగయ్య,,గౌడుగు శ్రీనివాస్ యాదవ్,,వడ్ల కొండ మల్లేష్,,సంతోష్ నాయక్, భీమేశ్,ఈశ్వర్,,జక్కుల రమేష్,, మోర వెంకట రమణ,, కడారి రవీందర్, రెడ్డగోని శివ,శివ కుమార్ తదతరులు పాల్గొన్నారు.

### మంత్రి క్యాంప్ కార్యాలయంలో

## ఘనంగా అంబేద్కర్ జయంతి



నల్గొండటౌన్, ఏప్రిల్ 14 (జనంసాక్షి)
భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాలు గర్వించదగ్గ నేత అని నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం నల్గొండ పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు.అదేవిధంగా పట్టణంలోని మర్రిగూడ బైపాస్, డీఈవో ఆఫీస్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, పలువురు కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ నాయకులు పాల్గొన్నారు.

## భారతీయుల గుండెల్లో చిరస్మరణీయుడు అంబేద్కర్



పాలకీడు (జనంసాక్షి):
న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా,రాజకీయవేత్తగా,సామాజిక సంస్కర్తగా,రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ అని పాలకవీడు ఎంపీపీ భూక్యా గోపాల్, జెడ్పిటిసి మాలోతు బుజ్జి మోతిలాల్ నాయక్ లు అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం మండలంలోని పలు గ్రామాలలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు,చిత్రపటాలకు నివాళులర్పించిన సందర్భంగా ప్రసంగించారు. అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ అని అన్నారు.దేశంలో అన్ని మతాలు, తెగలు, దళితులు,గిరిజనులు, వెనుకబడిన కులాలు తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సౌర్వభౌమాధి కారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యంగాన్ని రూపొందించారని ప్రశంసించారు.ఆయా కార్యక్రమాలలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు,ఎంపీటీసీ వెంకట్ విజయ నాయక్ ,నాయకులు ముళ్ళ మట్టయ్య, వెంకటేష్ ,రాకేష్, నాగరాజు, సైదా,వీరన్న, జ్యోతి, ఉమా శేషు,శ్రీకాంత్,చంటి,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## జనం సాక్షి క్యాలెండర్ ఆవిష్కరణ..



**చింతపల్లి ఏప్రిల్ 14 (జనంసాక్షి):**
చింతపల్లి మండల కేంద్రంలో బీజేపీ కార్యాలయంలో కర్నాటి సురేష్, గోపీడి అనిల్ రెడ్డి, మండల అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్, కుకుడపు రామకృష్ణ, ఆధ్వర్యంలో జనం సాక్షి క్యాలెండర్ ను ఆదివారం ఆవిష్కరించారు.ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు జనం సాక్షి పత్రిక అన్ని రంగాల్లో ముందుండి ప్రజల సమస్యలను వెలికి తీయడానికి ముందుంటుం దని అన్నారు..ఈ కార్యక్రమంలో ధరణి పతి రమణారావు, సముద్రాల నగేష్, బొడ్డు మహేష్, గౌడుగు శ్రీనివాస్, నాళ్ళ శివకుమార్, పున్న భీమేశ్వర్, కోడిదాల శ్రీను, అంజి, రమేష్, శివ, మహేష్, తదితరులు పాల్గొన్నారు..





## అణగారిన వర్గాల ఆశజ్యోతి డా బిఆర్ అంబేద్కర్

ఆత్మకూర్(ఎం) ఏప్రిల్ 14 (జనంసాక్షి)
ప్రపంచ మేధావి అణగారిన వర్గాల ఆశజ్యోతి నవభారత నిర్మాత డా బిఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పాలాభిషేకలతో పల్లెర్ల గ్రామంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ఏ ఒక్క వర్గానికి సొంతం కాదు అందరి వారు అణగారిన వర్గాలకు రిజర్వేషన్ కలిపించి ప్రతిఒక్కరికి ఓటు హక్కు కలిపించి చట్టసభలోకి పంపిన గొప్ప వారు ప్రపంచంలో ఎక్కడ లేనివిధంగా రాజ్యాంగం రచించిన ప్రపంచ మేధావి అని అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నరేందర్ గుప్తా మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి ఎంపీటీసీ మల్లారెడ్డి నల్లారెడ్డి లింగారెడ్డి మల్లారెడ్డి మోహన్ రెడ్డి కృష్ణా రెడ్డి వెంకన్న రాజేందర్ నర్సిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి రాజు నవీన్ క్రాంతి రవి శేఖర్ మహేష్ ప్రవీణ్ అంబేద్కర్ కమిటీ సభ్యులు చంద్రయ్య స్వామి శ్రీనివాస్ స్వామి అర్జున్ శేఖర్ స్వామి మౌర్య చరణ్ అనిల్ రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

### బీజేపీ ఆధ్వర్యంలో

## అంబేద్కర్ జయంతి వేడుకలు



నల్గొండటౌన్, ఏప్రిల్ 14(జనంసాక్షి) : భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్బంగా నల్గొండ జిల్లా కేంద్రంలో గల భాస్కర్ టాకీస్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన నల్గొండ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి శానంపూడి సైది రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్, జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి,రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ మరియు జిల్లా నాయకులు,పట్టణం నాయకులు,మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



హుజూర్ నగర్, ఏప్రిల్ 14 (జనంసాక్షి):
పట్టణంలోని తిలక్నగర్ అంబేద్కర్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు కోలపూడి యోహాన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అనగారిన వర్గాల ప్రజలందరికీ ఆదర్శవంతుడు, మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించిన యోధుడు, దళితులు అంటే వెనకబడ్డ వారు కాదు చరిత్ర సృష్టించ గలరని నిరూపించిన మహానుభావుడు అన్నారు. ప్రతి ఒక్క పౌరుడు ఓటు వేయాలని చట్టసభలో భారత రాజ్యాంగంలో ఏర్పాటు చేసినటువంటి మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన జన్మదిన వేడుకలు ఇలా ప్రతి సంవత్సరం హుజూర్ నగర్ పట్టణంలోని తిలక్నగర్ లో జరుపుకోవడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మ కొమ్మ యోనా, కోల్లపూడి దయాకర్, కోల్లపూడి కళ్యాణ్, మామిడి ఇమ్మానియేలు, కోల్లపూడి ఏసురత్నం, కుడుతొట్టి ఇర్మియ, కోల్లపూడి డేవిడ్, మామిడి బెంజిమేన్, మామిడి అశోక్, కోల్లపూడి కాంతయ్య, ఇశ్రాయేలు, మేస్త్రి. జాన్ వెస్లీ, రాజేష్. సతీష్. అబ్రహం. షద్రక్. ఇస్సాక్. రమేష్. అశోక్. అంబేద్కర్. మనోజ్ కుమార్. ప్రసాద్. పేతురు . మహిళలు. పద్మ. నేలమ్మ. జ్యోతి. భారతమ్మ. రోజమ్మ. మాణిక్యమ్మ. జ్ఞానమ్మ. సుబ్బు. శ్రీవిద్య. కుమారి. విక్రం. నిఖిల్. బిట్టు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డా.బి ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు..



**మణుగూరు, ఏప్రిల్ 14 (జనంసాక్షి):** మణుగూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నందు అంబేద్కర్ జయంతి సందర్భంగా పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి , నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత అణగారిన వర్గాల హక్కుల కోసం ఆధునిక భారతదేశం కోసం అలుపెరగని పోరాటం చేసిన ఆర్థిక వేత్త,రాజకీయవేత్త భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ యల్లలు దాటేలా చాటిచెప్పిన మహనీయుడు అంటరానితనం, కుల వివక్ష, కుల నిర్మాణ కోసం అహర్నిశలు శ్రమించిన సమరయోధుడు భారతరత్న డాక్టర్ బి ఆర్అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కాటబోయిన నాగేశ్వరరావు,పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టీ పి సి సి సభ్యులు చందా సంతోష్, మణుగూరు మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, వైస్ ఎంపీపీ కరివేధ వెంకటేశ్వరావు, ఎంపీటీసీ గుడిపూడి కోటేశ్వరావు, మణుగూరు మండల మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు బోగినేని వరలక్ష్మి ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచం మొత్తం గర్వించే మహనీయుడు అంబేద్కర్



నల్గొండటౌన్, ఏప్రిల్ 14(జనంసాక్షి): భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచం గర్వించే మహనీయుడు, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్బంగా నల్లగొండ జిల్లా కేంద్రం చర్లపల్లిలో మరియు భాస్కర్ టాకీస్ దగ్గరలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, నల్లగొండ మండల జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపాలిటీ వార్డు ల కౌన్సిలర్ లు, మరియు సర్పంచ్ లు ఎంపీటీసీ లు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు యువతకు మార్గదర్శకాలు



**కూసుపంచి ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బోధిసత్య డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు మండలంలోని నాయకన్ గూడెం గ్రామం బస్టాండ్ కూడలి వద్ద అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు చిలకబత్తిని రాము, కిన్నెర సైదులు, తిప్పర్తి సైదులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బస్టాండు కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన ఆశయాలను గుర్తు చేసుకున్నారు ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచ మేధావి ఆయన భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సమానమైన హక్కులు కలిగి ఉండేలా స్వేచ్ఛ స్వాతంత్ర్యాల మధ్య భారతదేశం లోని ప్రతి పౌరుడు జీవించటానికి హక్కు ఉండే విధంగా భారత రాజ్యాంగాన్ని నిర్మించి ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా చేశాడని పలువురు వక్తలు ఆయన ఆశయాలను గుర్తు చేసుకున్నారు అనంతరం బొడ్రాయి సెంటర్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు కంచర్ల పద్మ, మాజీ మండల పరిషత్ సభ్యులు తెలంగాణ రాష్ట్ర మాజీ మండల పరిషత్తుల సభ్యుల ఫోరం ఉపాధ్యక్షుడు జిల్లా కాంగ్రెస్ నాయకులు కొమురెల్లి ఆలింగా గోవిందరెడ్డి, స్పర్శ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ స్పర్శ సామాజిక సేవ ఫౌండర్ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గడ్డం గంగయ్య, కంచర్ల సుధీర్ రెడ్డి, కంచర్ల పవన్ రెడ్డి, దేశ బోయిన నాగేశ్వరరావు, మారోజు భీష్మాచారి, యల్లావుల గంగయ్య, గొల్లపూడి వీరన్న, సింగం శంకర్, కాసాని నరేష్, మహమ్మద్ మల్సూర్, షేక్ వహాబ్, గడ్డం ఉపేందర్, భయ్యా వినయ్, ఉల్లోజు తిరుమలేష్, మాజీ సర్పంచ్ సైదులు, మాజీ ఉపసర్పంచ్ శ్రీకాంత్, మరియు గ్రామంలోని వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు వివిధ సంఘా లకు సంబంధించిన యువజన సంఘాల నాయకులు అంబేద్కర్ అభిమానులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ నిర్మాత జయంతి వేడుకలు..



చింతపల్లి ఏప్రిల్ 14(జనం సాక్షి) రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అడుగు జాడల్లో నడవాలని తహసీల్దార్ పి.విజయ కుమార్ అన్నారు.. చింతపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో,గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ గా పి.విజయ కుమార్ పాల్గొన్ని డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసినివాళు లర్పించారు.ఆయన మాట్లాడుతూ దేశ ప్రజల్లో సమానత్వం కోసం అహర్నిశలు పరితపించిన కృషీవలుడు, మేథావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. ఈ వేడుకలలో ఆర్ ఐ యాదయ్య,,గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్, రాకేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

అంబేద్కర్ స్ఫూర్తి యూత్ ఆధ్వర్యంలో

## ఘనంగా అంబేద్కర్ జయంతి కార్యక్రమం



చింతలపాలెం జనంసాక్షి: దేశానికి దిశానిర్దేశం చేసిన దిక్సూచి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ భారతజాతి గర్వించదగ్గ నాయకుడు,భారత రాజ్యాంగ నిర్మాత,దిక్కుతోచని స్థితిలో ఉన్న దేశానికి దిశానిర్దేశం చేసి మార్గాన్ని చూపిన మహనీయుడు,సబ్బండ వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, రాజనీతిజ్ఞుడు, ఆర్థికవేత్త విశ్వ విజ్ఞాన మూర్తి,సమానత్వ స్ఫూర్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అలాంటి మహనీయుని త్యాగాలు,ఆశయాలు వృధా కారాదని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భారతరత్న అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ స్ఫూర్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దొండపాడు గ్రామంలో అంబేద్కర్ 133 వ జయంతి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చింతలపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరాల కొండారెడ్డి,సీనియర్ నాయకులు గోపిరెడ్డి పుల్లారెడ్డి,కొండా వీర రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షులు చెన్నకేశి వెంకయ్య,చింతలపాలెం మండల సోషల్ మీడియా అధ్యక్షులు దొంగల కార్తీక్,స్ఫూర్తి యూత్ కమిటీ సభ్యులు నన్నెపొంగు శేఖర్,చింతిరాల రవీంద్ర,పోతుల శ్రీకాంత్,మెరుగు వీరయ్య,రేపాల బాబురావు,వలపట్ల వెంకటేశ్వర్లు,నన్నే పొంగు రవికుమార్,వలపట్ల ప్రవీణ్,పిట్టల కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

- ఘనంగా 133వ జయంతి వేడుకలు..

- ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం - అయోధ్య



మణుగూరు, ఏప్రిల్ 14 (జనంసాక్షి): అంబేద్కర్ జయంతి సందర్భంగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అయోధ్య మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత రాజ్యంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఆర్థిక వేత్త, న్యాయ కోవిదుడు, రాజనీతిజ్ఞుడు, ప్రపంచ మేధావి భారత రత్న డా.బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా ఆ మహానియుడిని సేవలను స్మరించుకున్నారు. బడుగు, బలహీన వర్గాల కోసం అన్ని రకాల హక్కులను కల్పించిన ఘనత అంబేద్కర్ కు దక్కుతుందని, ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, రాజ్యాంగ నిర్మాతగా దేశ గమనాన్ని మార్చడంలో డా.బి.ఆర్.అంబేద్కర్ పోషించిన పాత్ర మరువలేనిది అన్నారు. ఎంతటి కష్టమైన పనైనా చిత్తశుద్ధితో, పట్టుదలతో ప్రయత్నిస్తే సాధించలేనిది ఏదీ లేదని అంబేద్కర్ జీవితం నేర్పిస్తుం దని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ లక్ష్మీనారాయణ,సిపిఐ పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్ ,మాజీ ఎంపీపీ ఎడారిరమేష్, నాయకులు సర్వర్, మంగి వీరయ్య ,కొత్తపల్లి సీతారాములు, ఆధార్ల రాములు,కన్నబోయిన ప్రసాద్ ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు చిక్కుల శివకుమార్ ,గోడిశాల వీరన్న బోశెట్టి సంపత్ ,మహిళా సంఘం మండల కార్యదర్శి నిర్మల ప్రమీల జగ్గన్న, ఆధార్ల రేణుక, యశోద,ఎన్నబోయిన సుధాకర్, లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు వెంకన్న బాబు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పేద వర్గాల హక్కుల కోసం కృషి చేసిన మహనీయుడు



నల్గొండ, ఏప్రిల్ 14(జనంసాక్షి) భారత రత్న బాబాసాహెబ్ అంబేద్కర్ పేద వర్గాల, హక్కుల కొరకు అభ్యున్నతి కొరకు కృషి చేసిన మహనీయుడని, భారత రాజ్యాంగ నిర్మాతగా దేశానికి ఆరాధ్యుడని జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్, నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు.బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మర్రిగూడ బైపాస్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృచేయాలని ప్రజలందరికీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కల్లు గీత కార్మిక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి,కనగల్ ఎంపీపీ కరీం పాషా,పట్టణ పార్టీ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్, కార్యదర్శి సంధినేని జనార్ధన్ రావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు..అయితగోని యాదయ్య,పిన్నపరెడ్డి మధుసూదన్ రెడ్డి దొడ్డి రమేష్, సుంకిరెడ్డి వెంకటరెడ్డి, గుండ్రెడ్డి యుగంధర్ రెడ్డి, కందుల లక్ష్మయ్య, కొప్పోలు విమలమ్మ,బీపంగి యాదయ్య, బీపంగి కిరణ్ బొజ్జ వెంకన్న,బొజ్జ సహదేవ్, పెరిక యాదయ్య, బొజ్జ నాగయ్య, బొజ్జ ఖతర్నాక్, బొజ్జ లింగస్వామి బజ్జ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



మధిర ఆర్.ని, ఏప్రిల్14(జనంసాక్షి)
మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఆదివారం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 133 వ జయంతి వేడుకలను మధిర మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురం శెట్టి కిషోర్,మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జీవిత చరిత్ర పై రాసిన పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబడుగు బలహీన వర్గాలు, మహిళల సాధికారతకు పాటు పడిన మహోనీయుడు అంబేద్కర్ అని దేశ భవిష్యత్తును ముందుగానే ఊహించి దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. దేశ పురోగమనానికి పునాదులు వేసిన అంబేద్కర్ అందించిన సేవలను స్మరించుకున్నారు. ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కట్టుబడి ఉండాలని అన్నారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే తెలంగాణ రాష్ట్రానికి జవజీవం పోసిందని ఆయన స్ఫూర్తితోనే ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి పాటు పడుతుందని అన్నారు. దళితుల అభ్యున్నతిలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీల సమగ్రాభివృద్ధికి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో అడుగులు వేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు,మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ జాకీర్ హుస్సేన్, మున్సిపాలిటీ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొండితోక సుధాకర్,పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరి వంశీకృష్ణ, పాటిబండ్ల సత్యంబాబు, దుంప వెంకటేశ్వర రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్,మువ్వ వెంకయ్య బాబు, బాలు నాయక్, చెరుకూరి నాగార్జున, ఎర్రగుంట రమేష్, మెండెం వెంకన్న, కోట డేవిడ్, బొల్లెద్దు రాజేంద్ర, కోట నాగరాజు, రామారావు, మాగం ప్రసాద్, ఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరం చక్రి, యన్నం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు ఇచ్చే స్కీముల అమౌంటు పెంచాలి




ఖమ్మంటౌన్,ఎప్రిల్14(జనంసాక్షి)
తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఐఎఫ్టియు ఖమ్మం జిల్లా కమిటీ సమావేశం ఈరోజు ఖమ్మం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో పేరబోయిన వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోసు పుల్లయ్య మాట్లాడుతూ సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు ఇచ్చే స్కీముల అమౌంట్ను పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ప్రస్తుత పరిస్థితులలో నిత్యవసర వస్తువుల ధరలు కానీ ఇతర వస్తువుల ధరలు కానీ విపరీతంగా పెరిగిన కారణంగా మ్యారేజి మెటర్నటీ బెనిఫిట్స్ కు ఇచ్చే 30000 ను లక్ష రూపాయలకు పెంచాలని సహజ మరణానికి ఐదు లక్షలు ఇవ్వాలని ప్రమాదమరణానికి 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్కీములకు అప్లై చేసుకున్న రెండు మూడు సంవత్సరాల కు కానీ శాంక్షన్ కావట్లేదని శాంక్షన్ అయినా బ్యాంకు ఖాతాలో అమౌంట్ తగిన సమయంలో జమ కావట్లేదని దీని వలన కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు మరియు బయోమెట్రిక్ విధానం వలన మరియు సైటు సరిగా రాకపోవడం వలన కార్మికులకు చాలా నష్టం జరుగుతుందని బయోమెట్రిక్ విధానాన్ని తీసివేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శీలం లెనిన్ నీలకంటి వెంకట నరసయ్య పెదపాక వెంకన్న నెమళ్ళ శ్రీనివాసులు పగిళ్ల లక్షలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు

# ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం బ్యూరో,ఎప్రిల్14(జనంసాక్షి)
భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కారించుకొని ఖమ్మం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాత పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అంబేద్కర్ గారి చిత్రపటానికి
పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. బడుగు వర్గాల అభ్యున్నతి కోసం, జాతి నిర్మాణం కోసం అంబేద్కర్ చేసిన సేవలు అనితర సాధ్యమని అన్నారు. భారత రాజ్యాంగం పునాదులపైనే ప్రజాస్వామ్య దేశంగా మనం నిలబడడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మీన్ నరేష్ కుమార్, ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ ఐలు కామరాజు, శ్రీశైలం, సురేష్, స్పెషల్ బ్రాంచ్ సిఐలు సతీష్, హానూక్ పాల్గొన్నారు.

# ప్రయాణికులు బాటసారులకు మజ్జిగ పంపిణీ





కల్లూరు ఏప్రిల్ 14,(జనం సాక్షి).
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల సాంబశివరావు సౌజన్యంతో బాటసారులు ప్రయాణికులకు ఆదివారం మజ్జిగ పంపిణీ చేశారు.కల్లూరు పట్టణంలోని చంద్రుపట్ల రోడ్డులో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమై దయానంద్ ఆశీస్సులతోమట్టా యువసేన ఆధ్వర్యంలో వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని అధిక ఉష్ణోగ్రతల నుంచి ప్రజలు ఉపశమనం పొందేందుకు బాటసారిలు ప్రయాణికుల సౌలభ్యం కోసం ఉచిత మజ్జిగ పంపిణీ, మినరల్ వాటర్ చలివేంద్రాన్ని గత వారం రోజులుగా దాతల సహకారంతో ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఈ సందర్భంగా దాత సాంబశివరావు 50 లీటర్ల మజ్జిగను వితరణగా అందించగా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందరావు ప్రజలకు మజ్జిగ పంపిణి చేసారు, ఈ కార్యక్రమంలోపసుమర్తి చందర్రావు భాగం ప్రభాకర్ రావు ఏనుగు సత్యంబాబు, హనుమ తండా మాజీ సర్పంచ్ ధారావత్ మోహన్ నాయక్ ఉబ్బనశ్రీను, దామల రాజు, దామల సురేష్, యాస శ్రీకాంత్, దార రంగా (కాంగ్రెస్ రంగా ) జొనబోయిన గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# భారత జాతి గర్వించదగ్గ మేధావి అంబేద్కర్

ఖమ్మం ఆర్సి,ఎప్రిల్14(జనంసాక్షి)
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ సృష్టికర్త భారత రాజ్యాంగ నిర్మాత రాజ్యాంగ పితామహుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని ఖమ్మం జిల్లా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఈ రోజున సుందరయ్య భవనం నందు రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వర రావు అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సభలో నున్నా నాగేశ్వర రావు మాట్లడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబెద్కర్ సమ సమాజం కోసం ఉద్యమించారని, భారత జాతి గర్వించదగ్గ మేధావి, భారత రాజ్యాంగాన్ని రాసి, జాతి ప్రజలకు అంకితం చేసిన మహొన్నత వ్యక్తి అని కొనియాడారు. అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని, బిజెపి మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని కోరారు. కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం 10 ఏళ్లుగా దేశంలో అరాచక పాలన చేస్తూ, దేశాన్ని విధ్వంసం చేసే విధంగా సంస్కరణలు చేస్తున్నారని, మరో దఫా అధికారంలోకి రావడానికి కులాల పేరిట, మతాల పేరిట చిచ్చులు పెడుతూ, దేశభక్తి పేరుతో యువతను పెడదోవ పట్టించే విధంగా పాకిస్తాన్, చైనా బూచి చూపి ఉద్వేగాలు రెచ్చగొడుతూ ఓట్లు దండుకునే కుయుక్తులు పన్నుతున్నారనీ, అసలు దేశ స్వాతంత్రోద్యమంతో ఎలాంటి సంబంధం లేని ఆర్ఎస్సెస్, బీజేపీ నేడు సినిమా రంగాన్ని తమ చేతుల్లోకి తీసుకొని అబద్ధపు కథలతో సినిమాలు తీసి, అదే నిజమైన చరిత్రగా, బ్రిటీష్ వారి బూట్లు తుడిచిన వారిని దేశభక్తులుగా చూపెడుతూ ప్రజల్ని పక్కదారి పట్టిస్తున్నారని, దేశంలో మోడీ షా సాగిస్తున్న అరాచక పాలనకు వ్యతిరేకంగా అంబేద్కర్, స్పూర్తితో ఉద్యమించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా నాయకులు ఎర్ర శ్రీకాంత్, పిన్నింటి రమ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు, ఎస్.కె. బషీరుద్దీన్, ఎం.సుబ్బారావు, టి.యల్. నర్సయ్య, మల్లెంపాటి వీరభద్రరావు, బండారు రమేష్, రఫి, బోడపట్ల రవీందర్, శివన్నారాయణ, మెరుగు సత్యనారాయణ, నందిపాటి మనోహర్, నాదెండ్ల శ్రీనివాస్, ప్రతాపనేని వెంకటేశ్వరరావు, మాచర్ల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు...

**- అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన అయ్యప్ప భక్తులు..**

**-అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం**





మణుగూరు, ఏప్రిల్ 14 (జనంసాక్షి):
మణుగూరు పట్టణం వర్తక సంఘం కళ్యాణమండపంలో హరిహర సుతుడు , కలియుగ దైవం శ్రీ అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలను అయ్యప్ప భక్తులు ఘనంగా నిర్వహించారు.. ముందుగా తెల్లవారుజామున అయ్యప్ప విగ్రహానికి నెయ్యి, పంచామృతం లతో అభిషేకం చేసి.. స్వామి వారి భజనలతో మారు మ్రోగింది. పట్టణం లోని అయ్యప్ప భక్తుల సహకారం తో సుమారు వెయ్యి మంది భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం మాలా ధారణ వేసే గురు స్వాములు ఈ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు , అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారని అయ్యప్ప భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..

## - అంబేద్కర్ కార్యాచరణ మహెూన్నతమైనది: పోతిరెడ్డి..

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 14 (జనంసాక్షి) :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతి ఉత్సవాలను వాడవాడలా ఘనంగా నిర్వహించారు. భారతదేశాన్ని లౌకిక, గణతంత్ర, ప్రజాస్వామిక రాజ్యంగా తీర్చిదిద్దేందుకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అనుసరించిన కార్యాచరణ మహెూన్నతమైనదని మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. భారత రత్న డా. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి వినమ్ర నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ దార్శనికత మూలంగానే రాజ్యాంగబద్ధంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని, బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితోనే తెలంగాణ ప్రభుత్వం సబ్బండ వర్గాలకు సంక్షేమ కార్యక్రమాలను అమలుపరుస్తున్నదన్నారు.

**- మహనీయుల మహెూత్సవ కమిటీ ఆధ్వర్యంలో...**
బూర్గంపహాడ్ మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్ లో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పండుగ మహనీయుల జయంతి పర్వదిన మహెూత్సవముల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ అందరివాడని కుల మత వర్ణ వర్గ లింగ బేధాలు లేకుండా అందరికీ సమాన రాజ్యాంగ హక్కులు కల్పించిన గొప్ప మానవతావాది అని కొనియాడారు.








**- డా. అంబేద్కర్ కు నివాళులు అర్పించిన కుంజా రమాదేవి..**
భారతరాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కుంజా రమాదేవి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు-బలహీన వర్గాల అభ్యున్నతికి క్రుషి చేశారని, స్త్రీ హక్కుల ప్రధాతని, అఖండ మేధావిగా కీర్తి ఘడించారన్నారు. అందుకే అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యతని కుంజా రమాదేవి అన్నారు.

**- కపర్తి భవన్లో అంబేద్కర్ జయంతి..**
సారపాక కపర్తిభవన్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జహుర్ అధ్యక్షత నిర్వహిచగా.. అంబేద్కర్ జయంతిని ఉద్దేశించి సిపిఐ జిల్లా నాయకులు పేరాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆయన ఆశయాలను సాధించాలని భారత రాజ్యాంగ రూపకర్త బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరగని కృషిచేసిన మహనీయుడని కొనియాడారు.

**పత్రికా ప్రకటన**
లిడాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతినీ పురస్కరించుకొని బూర్గంపాడు మండలం లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులులి

**- బూర్గంపహాడ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..**
బూర్గంపహాడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బి బ్లాక్ అధ్యక్షురాలు బర్ల నాగమణి, మందా నాగరాజు, చిప్పా రాజు, దాసరి సాంబ, పోలపల్లి సుధాకర్ రెడ్డి పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

**- బీసీ సంఘం ఆధ్వర్యంలో ...**
బీసీ సంఘం మండల అధ్యక్షుడు దాసరి సాంబ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత రాజ్యాంగాన్ని రచించి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్ కల్పించిన మహనీయుడని కొనియాడారు.



**రేణుక ఎల్లమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజ అనంతరం ప్రచారంలో మొదలు పెట్టిన బిజెపి పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి**

నల్గొండ, ఏప్రిల్ 14(జనంసాక్షి)
నల్లగొండ జిల్లా బీజేవైఎం ఆధ్వర్యంలో కనగల్ మండలం ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మ దేవస్థానం లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న నల్లగొండ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి పూజ అనంతరం ప్రచారం మొదలుపెట్టారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్,బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు వంగూరి రాఖీ,జిల్లా నాయకులు పట్టణ నాయకులు మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని గెలిపించండి

లింగస్వామి,మండల ప్రధాన కార్యదర్శి ఎర్రవిక్రమ్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు రాచకొండ నరసింహ,కుర్నాల రవీందర్,తూర్పుంటి ఎల్లయ్య,సీనియర్ నాయకులు వర్కల లక్ష్మయ్య,చిన్నికృష్ణ చేవెళ్లే మహేష్,ఎర్ర రాజు,బోయిని రాము,వరకాల గంగాధర్,చేవెళ్ల వెంకటేష్,సోప్పరి జనార్ధన్,వట్టిపల్లి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల సమర్ధ నిర్వహణకు తాసిల్దార్లు తనిఖీ చేయండి :కలెక్టర్ దాసరి హరిచందన

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 14,(జనం సాక్షి)
ధాన్యం కొనుగోలు కేంద్రాల సమర్థ నిర్వహనకు తాసిల్దారులు, డిప్యూటీ తాసిల్దారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనకి చేయాలనీ కలెక్టర్ దాసరి హరిచందన ఆదేశాలు జారీ చేశారు.కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలతో పాటు,దాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని చెప్పారు.
యాసంగి ధాన్యం కొనుగోలు కంట్రోల్ రూమ్ ఏర్పాటును,యాసంగి దాన్యం కొనుగోలు పై ఆమె వెల్లడించారు.2023- 24 యాసంగి ధాన్యం కొనుగోలుకు గాను ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా సమర్ధవంతంగా నిర్వహించేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఇందుకుగాను తహసిల్దారులు, డిప్యూటీ తాసిల్దారులు వారి పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్రమం తప్పకుండా,తనిఖీ చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కనీస సౌకర్యాలను పరిశీలించాలని, ముఖ్యంగా తాగునీరు, నీడ, విద్యుత్, తూకం కొలిచే యంత్రాలు, తూర్పారబట్టే యంత్రాలు ఉన్నది లేనిది చూడాలని,అలాగే టార్పాలిన్లు, ఇతర సౌకర్యాలు ఉన్నాయో లేదో పరిశీలించాలని కోరారు.యాసంగి ధాన్యం కొనుగోలు విషయమై ఆమె పౌరసరఫరాల అధికారులు జిల్లా, మండల స్థాయి అధికారులకు పలు సూచనలు,ఆదేశాలు జారీ చేశారు.

తహశీల్దారులు,డి టి లు,దాన్యం కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్ల నిర్వహణ చేస్తున్నది లేనిది, సరిపోయెంత మంది హమాలీలు ఉన్నది లేనిది చూడాలని,అలాగే ధాన్యం రవాణా చేసేందుకు అందుబాటులో ఉన్న వాహనాలు, సీరియల్ ప్రకారంగా ధాన్యం కొంటున్నది లేనిది చూడాలని ఆదేశించారు.ఎట్టి పరిస్థితులలో ధాన్యం కొనుగోలును సీరియల్ ఆర్డర్లో కొనాలని కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు సూచించారు.అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల ద్వారానే ధాన్యం కొనెలా చూడాలని, ఎట్టి పరిస్థితులలో మధ్యదలారీల వద్ద దాన్యాన్ని కొనకూడదన్నారు.తూకం



విషయంలో ఎట్టి పరిస్థితులలో తేడా ఉండకూడదన్నారు.తహసిల్దార్లు ధాన్యం కొనుగోలు కేంద్రాలతో పాటు ,వారి పరిధిలో ఉన్న రైస్ మిల్లులను సైతం తనిఖీ చేసి అక్కడ ధాన్యం దించుకునేందుకు, అలాగే ధాన్యం రవాణాకు వాహనాలు, హమాలీలు,ఇతర సౌకర్యాలను పరిశీలించాలన్నారు.ఆర్డీవోలు కూడా వారి పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా చేసి దాన్యం సేకరణ సక్రమంగా జరిగేలా చూడాలన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు,ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర ప్రకారమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని,ఈ విషయంలో రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్- ఏ ధాన్యానికి 2203/-రూపాయలు, సాధారణ రకానికి 2183/-రూపాయిలు కనీస మద్దతు ధర ఇస్తున్న విషయాన్ని రైతులకు తెలియజేసి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తెచ్చేలా చూడాలని చెప్పారు. రైతులు ధాన్యాన్ని శుభ్రం చేసి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చి కనీస మద్దతు ధర పొందెలా వారికి అవగాహన కల్పించాలన్నారు.
యాసంగి ధాన్యం కొనుగోలులో భాగంగా నల్గొండ జిల్లాలో 370 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని లక్ష్యంగా , గతనెల 28 నుండి ఇప్పటి వరకు జిల్లాలో 370 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని,ఐకెపి ద్వారా175, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా180, ఎఫ్.పి వి ల ద్వారా15 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు. ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 5 లక్షల మెట్రిక్ టన్నుల వరి దాన్యం కొనుగోలు అంచనా వేయగా,శనివారం వరకు 171 కోట్ల రూపాయల విలువ చేసే 77,783 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, పదివేల 780 మంది రైతులకు12 కోట్ల 66 లక్షల రూపాయలను వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్లు, తేమ కొలిచే యంత్రాలు, ధాన్యాన్ని తూర్పారబట్టే యంత్రాలు, ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా కోటి రెండు లక్షల గన్ని బ్యాగులు అందుబాటులో ఉండగా, 34 లక్షల గాన్ని బ్యాగులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు పంపించడం జరిగిందని వెల్లడించారు. ధాన్యం కొనుగోలు సక్రమ నిర్వహణకు క్షేత్ర స్థాయిలో అధికారులు ధాన్యం కొనుగోలు చేసిన మిల్లుల వద్ద అన్ని సౌకర్యాలు ఉన్నది లేని పరిశీలించాలని తెలియజేశారు.
ఏ- 2 రిజిస్టర్ లో నమోదు చేస్తున్నారో లేదో పరిశీలించాలని,అలాగే మిల్ పాయింట్ల వద్ద ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే సంబంధిత వ్యవసాయ అధికారి, తహసీల్దారులు తక్షణమే అక్కడికి వెళ్లి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.ధాన్యం కొనుగోలుకు ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే రైతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని,
ధాన్యం కొనుగోలు సందర్భంగా జిల్లా యంత్రాంగం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ కంట్రోల్ రూమ్ లో 24 గంటలు పని చేసే విధంగా 9963407064 నంబర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని,దాన్యం కొనుగోలు విషయంలో ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ లోని ఫోన్ కు సమాచారం చెప్తే యంత్రాంగం చర్యలు తీసుకున్నదని వెల్లడించారు.



దేవరకొండ పట్టణంలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్

# దళిత ఆడబిడ్డను అక్కున చేర్చుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండటౌన్, ఏప్రిల్ 14(జనంసాక్షి)

భర్త చనిపోయిన రెండో రోజే కవలలకు జన్మనిచ్చిన భార్య పుట్టిన పిల్లలకు అనారోగ్యం కారణంగా ఆస్పత్రిలో చికిత్సకు మానవత్వంతో రూ. లక్ష సాయం పంపిన కోమటిరెడ్డి మృతుడి భార్యకు నగదు అందించిన జడ్పీటీసీ పాశం రాంరెడ్డి వింటున్న ప్రతి ఒక్కరికీ కన్నీళు తెప్పించే ఓ నిరుపేద దళిత ఆడబిడ్డ కుటుంబం దయనీయ స్థితికి మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి చలించారు. తిప్పర్తి ఎస్సీ కాలనీకి చెందిన ఆ పేద కుటుంబానికి అండగా నిలిచారు. తిప్పర్తి పోలీస్ స్టేషన్లో కాంట్రాక్ట్ డ్రైవర్ గా పని చేస్తున్న చెరుకుపల్లి శ్రీకాంత్ నిండు గర్భిణీ అయిన తన భార్య చికిత్స పొందుతున్న నల్గొండ ఆస్పత్రికి వెళ్తూ ఇటీవల రాయినిగూడెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. భర్త చనిపోయిన రెండు రోజులకు శ్రీకాంత్ భార్య ఇద్దరు కవల పిల్లలకు జన్మనిచ్చింది. భర్త మృతితో ఆరోగ్యం దెబ్బతినడంతో పుట్టిన పిల్లలు వెంటనే అనారోగ్యానికి గురయ్యారు. ప్రస్తుతం చిన్నారులకు చికిత్స అందిస్తున్నారు. ఈ విషయం తిప్పర్తి జడ్పీటీసీ పాశం రాంరెడ్డి ద్వారా తెలుసుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి జరిగిన దారుణం పై చలించారు.తక్షణ సాయంగా రూపాయలు 1,00,000/(ఒక లక్ష రూపాయలు )ఆ కుటుంబానికి పంపించారు. అంబేద్కర్ జయంతి అయిన ఆదివారం రోజున తిప్పర్తి



మండల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు.తాము అండగా ఉంటామని మంత్రి చెప్పారని ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు. నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బద్దం సుధీర్, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాదూరి శ్రీనివాస్ రెడ్డి ,ముత్తినేని శ్యాంసుందర్, పాశం నరేష్ రెడ్డి, మాజీ సర్పంచులు రొట్టెల రమేష్ జాకటి మోష, మాజీ ఎంపిటిసి కిన్నెర అంజి, ఊట్కూరు సందీప్ రెడ్డి,మాజీ వార్డు మెంబర్లు వంగూరి గిరి, జాకటి భాస్కర్, బత్తుల సోమరాజు, బద్ధం సైదులు , కుక్కల రమేష్ రెడ్డి,పల్లె జానయ్య, చెరుకుపల్లి సురేందర్, కిన్నెర రవి, జానయ్య, వనపర్తి శ్రీరాములు, చింతకుంట్ల నాగరాజు, ఎండి గౌస్, తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడ బిఆర్ఎస్ పార్టీ

# ఖాళీ కానుందా?

**మర్రిగూడ, ఏప్రిల్ 14 (జనంసాక్షి):**

మర్రిగూడ బిఆర్ఎస్ పార్టీ ఖాళీగా కానుందా? అవుననే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు, మండలానికి చెందిన జడ్పిటిసి ఐదు మంది ఎంపీటీసీలు మరి కొంతమంది ముఖ్య నాయకులు పార్టీని వీడుతున్నట్లు తెలుస్తుంది, పదేళ్ల అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్నటువంటి నాయకులను పట్టించుకోకుండా పారాషూట్ నాయకులను పార్టీలో చేర్చుకొని పదేళ్లు పదవులు అనుభవించి అధికారం కోల్పోయిన ఐదు నెలల్లోనే బిఆర్ఎస్ పార్టీకి ఈ పరిస్థితి దాపురించింది, పార్టీ కోసం సర్వం కోల్పోయిన నాయకులను పట్టించుకోకుండా పక్క పార్టీలో నుంచి దంపు చేసుకోవడం వల్లనే బిఆర్ఎస్ కార్యకర్తల మనోభావాలు దెబ్బతిని సహాయ నిరాకరణ చేసినట్లు తెలుస్తుంది, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వైఖరి వల్లనే పార్టీ పూర్తిస్థాయిలో నష్టపోయిందని నాయకులంటున్నారు, పార్టీలో తన వర్గం వాళ్లకే పెత్తనం చేయడం వలన ఈ సమస్య ఏర్పడిందని, పదేళ్లు అధికార అనుభవించి, డబ్బులు భూములు సంపాదించుకొని ఇప్పుడు ముఖం చాటేస్తున్నారని బిఆర్ఎస్ కార్యకర్తలు అంటున్నారు,



## ట్రాన్స్ఫార్మర్ తో జర భద్రం

ఎలాంటి రక్షణ వలయం లేకపోవడంతో ఎవరైనా తెలియక తాకే ప్రమాదం పొంచి ఉన్నది. ఈ రోడ్డు నుంచే అనుముల గూడెం, లక్కవరం, శ్రీనివాసపురం, అమరవరం, అంజలిపురం గ్రామాలకు చాలామంది వివిధ పనుల మీద హుజూర్ నగర్ కు రావడం, వెళుతుండడం జరుగుతుంది. అనుకోకుండా ఏదైనా ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉన్నది. వేసవి కాలం కావడంతో మూగ జీవాలు, జంతువులు, ప్రజల ప్రాణాలకు నష్టం వాటిల్లకుండా ప్రమాదం నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. కావున విద్యుత్ అధికారులు వెంటనే ఎత్తు దిమ్మెను నిర్మించి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

**విద్యుత్ ఏ.ఈ రాంప్రసాద్ వివరణ కోరగా...**

హుజూర్ నగర్ పట్టణంలోని బైపాస్ రోడ్డు వెడల్పు చేసే కార్యక్రమంలో భాగంగా జెసీబీ తగలడంతో ట్రాన్స్ఫార్మర్ గోడ కొద్దిగా కూలిందనే విషయం మా దృష్టికి వచ్చింది. వెంటనే ఈ ట్రాన్స్ఫార్మర్ కు రక్షణ చర్యలు చేపట్టి, త్వరలోనే కొత్త దిమ్మె ఏర్పాటు చేస్తామన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

## కొనుగోలు ధాన్యాన్ని సత్వరమే మిల్లులకు పంపాలి

## దళారులపై నిఘా-జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):

జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆదివారం దురాజ్ పల్లి నవరత్న రైస్ మిల్లు, రామకోటి తండాలో మెప్మా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతుల నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఎక్కువగా వస్తుందని, ఇప్పటికే ఆ దిశగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, రైతులు అధైర్యపడవద్దని, ప్రతి చివరి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.అన్ని కేంద్రాల్లో ఇప్పటికే మండల స్థాయి అధికారులు, ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత రైతు వివరాలు టాబ్ ఎంట్రీ లో నమోదు చేసి తదుపరి ట్యాగింగ్ చేసిన రైస్ మిల్లులకు సత్వరమే పంపించాలని సూచించారు.జిల్లాలో ఇప్పటివరకు 16133.840 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు.నాలుగు రోజులు సెలవులు ఉన్నప్పటికీ కూడా జిల్లా అధికారులు కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తున్నారని తెలిపారు.మిల్లర్లు ధాన్యం లోడ్ వెంటనే దిగుమతి చేసుకోవాలని ఇబ్బందులు కల్గించవద్దని అన్నారు.అన్ని కేంద్రాల్లో రైతులు తెచ్చే ధాన్యం తేమశాతం 17కి మించకుండా ఉండేలా చూడాలని,మెప్మా కేంద్రంలోని ధాన్యం తేమ శాతం పరిశీలించారు. రైతులు నేరుగా మిల్లర్లకు ధాన్యం అమ్మిన మద్దతు ధర వచ్చేలా కృషి చేస్తామని,అలాగే దళారుల నుండి రైతులకు ఇబ్బంది ఉంటే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.అకాల వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున అన్ని కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, ఎక్కడ కూడా హమాలీలు, గన్ని సంచులు కొరత లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



**సిఎంఆర్ రైస్ సత్వమే అందించాలి..**

జిల్లాలో 2023-24 సంవత్సరం ఖరీఫ్ సిఎంఆర్ రైస్ మిల్లర్లు సత్వరమే అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు అన్నారు.ఆదివారం నవరత్న రైస్ మిల్లును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 64 మిల్లల నుండి సిఎంఆర్ రైస్ ఎఫ్సిఐ అందజేయాల్సి ఉందని, వెంటనే అందించాలని మిల్లర్లను ఆదేశించారు. సిఎంఆర్ రైస్ స్టోరేజికై మిర్యాలగూడెం,కోదాడకు సంబంధించి ఖమ్మంలో సదుపాయం కల్పించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎస్ఓ మోహన్ బాబు, డిఎంఓ నాగేశ్వర శర్మ, మెప్మా, ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాలితులు పాలకులు కావాలన్నదే అంబేద్కర్ ఆశయం: డాక్టర్ కె వి కృష్ణారావు



ఖమ్మం ఆర్సి, ఏప్రిల్14(జనంసాక్షి) జనాభాలో అత్యధిక శాతంగా పాలి తు లైన ఎస్సీ , ఎస్టీ , బీసీ , మైనార్టీలు పాలకులు కావాలన్నదే మన దేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక జిల్లా కార్యాలయంలో ఆదివారం బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతి కార్యక్రమం లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాణోతు బద్రు నాయక్ అధ్యక్షతన జరిగింది. తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి , చిట్యాల ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ , ప్రభుత్వ వైద్యులు డాక్టర్ కె వి కృష్ణారావు , వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ మనవడు రామచంద్రయ్య , ముని మనవరాలు శ్వేత , అంబేద్కరిస్ట్ గుంతేటి వీరభద్రం , ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ ఎస్ కే. నజీమా మాట్లాడుతూ ప్రశ్నించకుంటే బానిసలుగా మిగిలిపోతామని , మనం పాలి తు లు గా కాకుండా పాలకులు గా మారాలన్నదే అంబేద్కర్ ఆశయం అన్నారు. కేవలం దళితుల ఆర్థిక సామాజిక రాజకీయ సమానత్వం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన బాబాసాహెబ్ విద్య ద్వారానే చైతన్యం చెందుతారని , ఆ విద్య మహిళలకు కూడా అవసరమేనని భావించి అందుకు అనుగుణంగా పాటుపడిన దార్శనికుడు ఆయన అన్నారు. మన హక్కుల సాధన కోసం రాజ్యాంగంలో ఎన్నో చట్టాలను తీసుకొచ్చిన అంబేద్కర్ మహనీయుడు ... చదువుకోండి , సంఘటితం కండి , పోరాడండి.. మీపై మీరు విశ్వాసం పెంపొందించుకోండి తద్వారా మనకు ఓటమి అంటూ ఉండదని చెప్పిన విషయాలను ప్రస్తావించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి ఆలోచనపరుడు ,తత్వవేత్త , రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాకుండా ఆయన గొప్ప మానవతా వాది అని కొనియాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరోచితం పోరాటం సలిపిన చిట్యాల ఐలమ్మ మహిళలకు , వారి ఉద్యమాలకు స్ఫూర్తి ప్రదాత అని, ఆమె చూపిన పోరాట మార్గంలో , అంబేద్కర్ ద్వారా లభించిన హక్కుల పరిరక్షణకు నేటి సమకాలీన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. చిట్యాల ఐలమ్మ మనవడు రామచంద్రయ్య తో పాటు మనవడు మనవరాలు రాము శ్వేత లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. మహాత్మ సావిత్రిబాయి పూలే వీరనారి మహిళా సంఘం అధ్యక్షురాలు ఉపేంద్రబాయి , ప్రధాన కార్యదర్శి ఝాన్సీ , రిటైర్డ్ సిఐ నాగయ్య , నాగేశ్వరరావు , హనుమంతరావు, శివ నాయక్ , విజయ్ కుమార్, పగిడిపల్లి నాగేశ్వరరావు , వెంకటరమణ లు ప్రసంగించగా కార్యక్రమంలో గూగులోతు రవీందర్ నాయక్ ,కృష్ణవేణి ,దీన కుమారి , నాగేంద్ర కుమార్ , శ్రీదేవి , చందు ,నాగమణి ,పద్మ ,సుజాత , వీరన్న నాయక్ ,బట్టు రాజేంద్ర ,గోపాలరావు ,శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ ఆదర్శ సిల్వర్ జూబ్లీ ఉత్సవం

చింతకాని ,ఎప్రిల్14(జనంసాక్షి) నేటి విద్యార్థులే భావి భారత పౌరులని చింతకాని తహసీల్దార్ రమేష్ పేర్కొన్నారు. నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయం సిల్వర్ జూబ్లీ ఉత్సవాల కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. ఉత్సవాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నతంగా ఎదగాలని ఆయన సూచించారు. తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సూచనలను పాటిస్తూ ఉన్నత ఆశయాలతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. సమాజంలో జరుగుతున్న మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ విజయం వైపు పయనించా లన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సిల్వర్ జూబ్లీ సందర్భంగా గ్రామానికి చెందిన విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. పాఠశాల ప్రారంభించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను, బోధనేతర సిబ్బందిని శాలువాలు , పూలమాలలు, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్, వత్సవాయి అన్నపూర్ణ విద్యాలయం ప్రిన్సిపల్ వాసిరెడ్డి నరేంద్ర దేవ్, ప్రముఖ విద్యావేత్త, విశ్రాంత సైనిక ఉద్యోగి అరుణ్ కుమార్, ఆదర్శ విద్యాలయం వ్యవస్థాపకులు చావా అరుణ్ కుమార్ , బోడేపుడి కిరణ్, ఉపాధ్యాయులు బొల్లా రేణుక, రెడ్డిమల్ల వినీల, గోపీచంద్, సుజిత, త్రివేణి, పార్వతి, సుజాత, ఝాన్సీ, జ్యోతి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

కారేపల్లి, ఏప్రిల్14(జనంసాక్షి) : కారేపల్లి మండలం ఇటివల మృతి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలను ఆదివారం బీఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు పరామర్శించారు. గోవింద్‌తండాలో బానోత్ లాలు మాతృమూర్తి వీరమ్మ సంస్మరణ కార్యక్రం జరిగింది. ఈకార్యక్రమానికి జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, తెలంగాణ ఉద్యమకారుడు జడల వెంకటేశ్వర్లు హాజరై బానోత్ వీరమ్మ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళ్లు ఆర్పించారు. భాగ్యనగర్‌తండాలో భూక్యా నాగేశ్వరరావు దశదిశ కర్మలకు హాజరైనా నాయకులు నాగేశ్వరరావుచిత్రపటానికి నివాళ్లు ఆర్పించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇస్లావత్ బన్సీలాల్, బీఆర్ఎస్ నాయకులు డొంకెన రవీందర్, జుంకీలాల్, వాంకుడోత్ బన్సీలాల్, భూక్యా చందునాయక్, బర్మావత్ కోటి, శంకర్, జడల కళ్యాణ్, బానోత్ రాజేష్, తెల్లగొర్ల రామారావు, దారావత్ వికాస్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో దుక్కిటెద్దు మృతి

కారేపల్లి, ఏప్రిల్14(జనంసాక్షి) : విద్యుద్ఘాతంతో దుక్కిటెద్దు మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం భాగ్యనగర్‌లో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌పార్మర్ తక్కువ ఎత్తులో ఉంది. భగవాన్‌కు చెందిన దుక్కిటెద్దు మేతకు ట్రాన్స్‌పార్మర్ వద్దకు వెళ్ళింది. దీంతో విద్యుద్ఘాతం తగిలి ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. గ్రామంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదభరితంగా ఉంది దాని ఎత్తు పెంచాలని గ్రామస్తులు విద్యుత్ అధికారులకు అనేక సార్లు విన్నవించిన పెడచెవిన పెట్టిన ఫలితమే నేడు దుక్కిటెద్దు మృతి చెందిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రూ.60వేల విలువైన దుక్కిటెద్దు మృతి చెందటంతో రైతు ను ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## బాగ్యనగర్‌తండాలో ఘనంగా బోనాలు ముగిసిన గ్రామదేవతల ప్రతిష్ట మహొత్సవాలు

కారేపల్లి, ఏప్రిల్14(జనంసాక్షి) :

కారేపల్లి మండలం భాగ్యనగర్‌తండా (మున్యాతండా)లో గ్రామదేవతవిగ్రహాల ప్రతిష్ట అదివారం బోనాల సమర్పణతో ముగిశాయి. నూతనంగా ప్రతిష్టించిన గ్రామదేవతలకు గ్రామస్తులు ప్రతి ఇంటి నుండి బోనం తీసుకెళ్ళి అమ్మవార్లకు సమర్పించారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా భద్రాయి, ముత్యాలమ్మ తల్లి ఆలయాలకు చేరుకొని అభిషేకాలు నిర్వహించి బోనాలను సమర్పించారు. బోనాల సందర్బంగా ఆడబిడ్డలు బంధువులతో గ్రామంలో సందడి నెలకొంది. ఈకార్యక్రమంలో గ్రామస్తులు గుగులోతు కిషన్, గుగులోతు చిన్న, బానోతు లింగ, గుగులోత్ దాద్ల, వాంకుడోత్ బాలియా, జర్పల హేమ్ చంద్, జర్పల హీరాలాల్, వాంకుడోత్ లాలు, వాంకుడోత్ శివలాల్, జర్పల సుదీప్, సందీప్, బీఆర్ఎస్ మాజీ మండల కార్యదర్శి అజ్మీర వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి

కారేపల్లి, ఏప్రిల్14(జనంసాక్షి) : కారేపల్లి మండలంలో అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం కారేపల్లిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాసంఘాలు, వివిధ పార్టీల ఆధ్వర్యంలో వేడుకలను జరిపారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దామళ్ల సత్యం, ఆదెర్ల రాములు, సిహెచ్. వెంకటేశ్వర్లు, పీరయ్య, ఆదెర్ల రామారావు, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, తలారి చంద్రప్రకాశ్, మేదరి వీరప్రతాఫ్(టోనీ), బానోత్ దేవ్లానాయక్, బానోత్ హీరాలాల్, భీముడు, వాంకుడోత్ గోపాల్, సీపీఎం నాయకులు కొండెబోయిన నాగేశ్వరరావు, తలారి దేవప్రకాశ్, బీఆర్ఎస్ నాయకులు వాంకుడోత్ జగన్, జడల వెంకటేశ్వర్లు, పిల్లి వెంకటేశ్వర్లు, సంత ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, నెహ్రూ, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

కారేపల్లి, ఏప్రిల్14(జనంసాక్షి) : కారేపల్లి మండలంలో పేరుపల్లి, ఉసిరికాయలపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆదివారం కాంగ్రెస్ లో చేరారు. ఖమ్మం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ సమక్షంలో పార్టీ కండువాను కప్పుకున్నారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో పేరుపల్లి బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఎండీ.మౌలాలి, నాయకులు కాలపాక అనందరావు, బచ్చలకూరి ఉపేందర్, ఉసిరికాయలపల్లికి చెందిన బోడ రవి, పచ్చిపాల వెంకట్‌లు ఉన్నారు. పార్లమెంట ఎన్నికల్లో శక్తివంచలేకుండా పనిచేయాలని, వారికి అండగా ఉంటానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు.

### మంత్రి తుమ్మలను కలిసిన సంత ఆలయ చైర్మన్ ఐలయ్య



కారేపల్లి, ఏప్రిల్14(జనంసాక్షి) : కారేపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి(సంత) ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య ఆదివారం రాష్ట్ర వ్యవసాయ, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కలిశారు. ఖమ్మంలో మంత్రిని కలిసి కారేపల్లి మండలంలో వివిధ అభివృద్ధి పనులను ఆయన దృష్టికి తీసుకవచ్చారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా మండలంలో సస్యశ్యామలం చేయటానికి కృషి చేయాలని, ప్రాజెక్టు నీటికి బుగ్గవాగుకు అనుసంధానం చేయాలని మంత్రిని వేడుకున్నారు. మండల సమస్యలపై మంత్రి సానుకూలం స్పందించినట్లు ఐలయ్య తెలిపారు. ఈకార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నాయకులు గుత్తా వెంకటేశ్వర్లు ఉన్నారు.

## జార్జి రెడ్డి స్ఫూర్తితో యువత మతోన్మాదం పై పోరాటానికి సిద్ధం కావాలి.. పి వై ఎల్ జిల్లా కార్యదర్శి రాకేష్

ఖమ్మం బ్యూరో,ఎప్రిల్14(జనంసాక్షి) ఉస్మానియా అరుణతార విప్లవ విద్యార్థి ఉద్యమ వ్యవస్థాపకుడు కామ్రేడ్ జార్జిరెడ్డి స్ఫూర్తితో యువత మతోన్మాదం పై పోరాటానికి సిద్ధం కావాలని పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వి రాకేష్,డివిజన్ కార్యదర్శి జై భరత్ యువతకు పిలుపునిచ్చారు.ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ ధ్రువతార కామ్రేడ్ జార్జి రెడ్డి 52వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని 53వ డివిజన్ లో పి వై ఎల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జార్జిరెడ్డి చిత్రపటానికి పూలు వేసి నివాళి అర్పించారు. పి వై ఎల్ డివిజన్ అధ్యక్షులు మంద సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో వారు పాల్గొని మాట్లాడుతూ. ఉస్మానియా యూనివర్సిటీలో న్యూక్లియర్ ఫిజిక్స్‌లో గోల్డ్ మెడలిస్ట్ (పీహెచ్‌డీ ) సాధించి నిరంతరం విద్యార్థుల, యువకుల సమస్యలపై పోరాడిన విప్లవ విద్యార్థి సంఘ నాయకుడు జార్జిరెడ్డిని 1972 ఏప్రిల్ 14 న ఎన్నికల ప్రచారానికి వెళ్లి తిరిగొస్తున్న సమయంలో ఒంటరిగా ఉన్న జార్జిపై మతోన్మాద దుండగులు 30 మందికి పైగా ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ కళాశాల మెట్లపై కత్తులతో దాడి చేసి చంపేశారు. జార్జి చనిపోయి నేటికీ 52 ఏళ్ళు కడుస్తున్న గాని ఇంకా మన మధ్య సజీవంగా జ్ఞాపకంగా విప్లవ శక్తిగా జీవిస్తున్నాడని ఆయన అన్నారు రాష్ట్రంలో దేశంలో జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో మోడీ ప్రభుత్వం యువతకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోసం చేసిందని ఇంకా ప్రజలను వాగ్దానాల పేరుతోటి మోసం చేసిందని, మనువాద మతోన్మాద విధానాల అనుసరించి అయోధ్యలో రాముడి గుడి నిర్మాణం చేసి మనువాద బావజాలాన్ని ప్రజలలో వ్యాపింపజేసి, ఓట్లలో గెలిచి మూడోసారి అధికారంలోకి రావాలని మోడీ కుట్రలు కుయుక్తులు పన్నడాన్ని యువత వ్యతిరేకించి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో యువత మతోన్మాత పాసిస్ట్ బిజెపి ను ఓడించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ నగర కార్యదర్శి రవీందర్ డివిజన్ నాయకులు సునీల్ , అశోక్ సాగర్ వేదిక జుగీత్ తదితరులు పాల్గొన్నారు..